



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
మంగళవారం 27, జనవరి 2026


## జిల్లా సమగ్రాభివృద్ధికి
# ప్రణాళికాబద్ధ చర్యలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- సన్న వడ్లు పండించిన 39,475
- రైతుల ఖాతాలో 113 కోట్ల 57 లక్షలు జమ
- 26 కోట్ల 31 లక్షల సబ్సిడితో 9లక్షల 30 వేల గ్యాస్ సిలిండర్ లు సరఫరా
- 200 కోట్ల 53 లక్షల తో 2,46,855 గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా
- 162 కోట్ల 54 లక్షలతో మున్నేరు పాలేరు లింక్ కేనాల్ పనులు
- విద్యా, వైద్య శాఖల పని తీరు మెరుగయ్యేలా ప్రత్యేక కార్యాచరణ
- గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరించి తన సందేశాన్నిచ్చిన జిల్లా కలెక్టర్



2 లో..





**ఖమ్మం (సూర్య బ్యూరో):** జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ పాల్గొని, పోలీసు గౌరవం వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు.

## ఘనంగా 77వ
# గణతంత్ర వేడుకలు

ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్

2 లో..






**కొత్తగూడెం కలక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)**-కొత్తగూడెం లోని ప్రగతి మైదానంలో 77వ గణతంత్ర వేడుకలు ఘణంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ పాల్గొన్నారు.అనంతరం పోలిసుల గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఆకాంక్షిస్తూ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల వెనక ఎంతో మంది పోరాటయోదుల త్యాగం దాగి ఉన్నదని గుర్తు చేసారు. ప్రజాసేవకులుగా మన ఉద్యోగ జీవితం ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా సాగాలని, మన సేవా కాలం ప్రజల అభ్యున్నతికే అంకితమవాలని మనసారా ఆకాక్షించారు. దేశభక్తుల త్యాగాలు, ఆశయాల స్ఫూర్తితో భారత సంస్కృతి ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్న ఈ శుభ సందర్భంలో జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని ప్రజలకు వివరించడం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## సింగరేణిలో సెక్యూరిటి గార్డు
# అక్రమాలు

- సీఎంపిఎఫ్ ఇప్పిస్తానని తోటి ఉద్యోగులకు కుచ్చుటోపీ
- ఫిర్యాదు చేసిన పట్టించుకోని సెక్యూరిటీ ఆఫీసర్



2 లో..

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**- తోటి ఉద్యోగుల ఆర్ధిక అవసరాలు ఆయనకు కలిసొచ్చింది.ఇదే అదునుగా భావించిన ఆ ఘనుడు సీఎంపిఎఫ్ ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని తనతో పనిచేసే వారికే కుచ్చుటోపీ పెట్టిన ఘటన మణుగూరులో చోటుచేసుకుంది.

## ప్రజా సమస్యల పరిష్కార లక్ష్యంగా
# అధికారులు పనిచేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ
- కలెక్టరేట్ లో జాతీయ పతాకావిష్కరణ చేసిన అదనపు కలెక్టర్



2 లో..

# జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు











జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ
సన్న వడ్లు పండించిన 39 వేల 475 మంది రైతుల ఖాతాలలో 113 కోట్ల 57 లక్షల బోనస్ జమ చేశామని, 19 కోట్ల రూపాయల సబ్సిడీ మంజూరు చేసి ప్రస్తుత సంవత్సరం నూతనంగా మరో 8 వేల 636 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట విస్తరించినట్లు కలెక్టర్ తెలిపారు. అర్హులైన నిరుపేద కుటుంబాలకు రేషన్ క్రింద సన్న బియ్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నూతనంగా 55 వేల 494 రేషన్ కార్డులు జారీ చేయడం ద్వారా అదనంగా 2,16,543 మంది పేదలు రేషన్ ద్వారా సన్న బియ్యం పొందుతున్నారని, మహాలక్ష్మి పథకం క్రింద జిల్లాలోని 2 లక్షల 43 వేల మంది లబ్దిదారులకు 9 లక్షల 30 వేల గ్యాస్ సిలిండర్లను 26 కోట్ల 31 లక్షల సబ్సిడితో 500 రూపాయలకే అందజేశామని, ఆర్టిసి బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడం ద్వారా 255 కోట్ల 97 లక్షల రూపాయలను ఆదా చేసినట్లు తెలిపారు. జిల్లాలో నిరుపేదలకు 16 వేల 523 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి, ఇప్పటి వరకు లబ్ధిదారుల ఖాతాలలో 400 కోట్ల 72 లక్షల నిధులు జమ చేశాం. గృహజ్యోతి పథకం క్రింద జిల్లాలో 200 యూనిట్లకు లోబడి విద్యుత్తును వినియోగిస్తున్న 2,46,855 మంది కుటుంబాలకు 200 కోట్ల 53 లక్షల సబ్సిడీ భరించి జీరో బిల్ జారీ చేశామని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా పాలేరు లింక్ కాలువ ద్వారా పాలేరు రిజర్వాయర్ దిగువన ఉన్న ఎన్.ఎస్.పి. ఎడమ కాలువ, వైరా, లంకాసాగర్ ప్రాజెక్ట్, చిన్న నీటి వనరులలో సాగునీరు అందించే ప్యాకేజీ 15 పనులు పూర్తి కాగా ప్యాకేజీ 14, 16 పనులు పురోగతిలో ఉన్నాయని, సత్తుపల్లికి సాగునీరు అందించే సత్తుపల్లి ట్రంక్ పనులు (ప్యాకేజీ 9 & 10), కాలువ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. రఘునాథపాలెం మండలంలో 66 కోట్ల 33 లక్షలతో నిర్మించిన మంచుకొండ ఎత్తిపోతల పథకం ప్రారంభించామని, చింతకాని మండలంలో 2500 ఎకరాల ఆయకట్టు సాగునీరు అందించేందుకు కొదుమూరు వందనం సెకండ్ ఫేజ్ లిఫ్ట్ పనులు 35 కోట్ల 75 లక్షలతో చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్ఓ పద్మశ్రీ, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిసిపి ప్రసాద్ రావు, జెడ్పీ సి ఈ ఓ దీక్షా రైనా, ఫ్రీడం ఫైటర్స్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు, అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు

మహిళల సంక్షేమం దిశగా అమలవుతున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం, మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్య శ్రీ, రైతు రుణమాఫీ, రైతు బీమా, వ్యవసాయ యాంత్రీకరణ, రైతు వేదికల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ రైతుల ఆదాయం పెంపుదలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు.సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా ప్రధాన కాలువ పనులు పూర్తిచేసి పంపు హౌసులను ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలో కొత్త ఆయకట్టు అభివృద్ధి, చెరువుల ఆయకట్టు స్థిరీకరణకు సాగునీటి వసతులు కల్పించేందుకు ఉప కాలువల పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల పథకంను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ఉద్యానవన, పట్టు పరిశ్రమల రంగంలో జిల్లాకు ప్రత్యేక గుర్తింపు లభిస్తోందని, ఆయిల్ ఫామ్, కోకో వంటి పంటల సాగుతో పాటు బిందు సేద్య పథకం ద్వారా రైతులకు రాయితీతో ఆధునిక సాగు పరికరాలు అందించి నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేసారు. మారుమూల గ్రామాలు, నిరుపేదలు నివసిస్తున్న ఈ జిల్లా సమగ్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న గౌరవ ప్రజాప్రతినిధులకు, జిల్లా ప్రజలకు, ప్రభుత్వ యంత్రాంగానికి, పాత్రికేయులకు ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. అనంతరం ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.



## ప్రజా సమస్యల పరిష్కార లక్ష్యంగా అధికారులు పనిచేయాలి

ఖమ్మం, జనవరి (మేజర్ న్యూస్): ప్రజా సమస్యల పరిష్కార లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం సాధించుకున్న తర్వాత దేశం రాజ్యాంగాన్ని రచించుకొని 26 జనవరి, 1950 న అమలులోకి తెచ్చుకొని ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా రూపుదిద్దుకుందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార లక్ష్యంగా అధికారులు అందరు కలిసికట్టుగా పని చేయాలని తెలిపారు. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించామని, రాబోయే మునిసిపల్ ఎన్నికలు అలాగే సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ, ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలపై అధికారులు వ్యక్తిగత శ్రద్ధతో, చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మేడారం జాతర బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు




**భద్రాచలం ఆర్ సి (మేజర్ న్యూస్):** టి.ఎస్.ఆర్.టి.సి భద్రాచలం బస్సు స్టాండ్ లో మేడారం బస్సు లను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రారంభించారు. మేడారం జాతర ను పురస్కరించుకొని భద్రాచలం డిపో నుండి ఆర్.టి.సి బస్సు లను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆర్.టి.సి సిబ్బందికి తాళ్లూరి పంచాక్షరయ్య టీ షర్ట్ లు, పాకాల దుర్గాప్రసాద్ కాప్ లు పంచడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో భద్రాచలం సర్పంచ్ కృష్ణ, డిపో మేనేజర్ జంగయ్య, అసిస్టెంట్ డి.ఎం విజయశ్రీ, ఎం.ఎఫ్ శ్రీనివాస్ రావు ఆర్.టి.సి సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సింగరేణిలో సెక్యూరిటి గార్డు అక్రమాలు

సింగరేణిలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులుగా పని చేస్తున్న సుమారు పది మంది తోటి సెక్యూరిటీ గార్డు చేతిలో మోసపోయామని పది నెలల తర్వాత తెలుసుకున్నారు.తమ ఆర్థిక అవసరాల కోసం సీఎంపిఎఫ్ డబ్బులు కోసం కొందరు దరఖాస్తు చేసుకున్నారు.కొన్ని సాంకేతిక కారణాల వలన డబ్బులు వారికి రాలేదు.ఈ విషయం తెలుసుకున్న తోటి సెక్యూరిటీ గార్డు నేను ఇప్పిస్తానని..కానీ కొంత డబ్బులు చెల్లించాలని తెలిపగా..దానికి అంగీకరించారు. దీంతో ఒకేచోట పనిచేస్తున్న అతడిని నమ్మి డబ్బులు ఇచ్చారు.కానీ నెలలు గడుస్తున్నా ఎంతకీ సీఎంపిఎఫ్ డబ్బులు రాకపోవడంతో మోసపోయామని గ్రహించిన సెక్యూరిటీ గార్డులు అతడిని నిలదీయగా..అతడు మరో సెక్యూరిటీ సూపర్ వైజర్ పేరు చెప్పడంతో ఖంగుతున్నారు. దీంతో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాసరావు కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.ఇదిలా ఉండగా ఈ విషయం బయటకు పొక్కకుండా కొందరు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది.

## రిపబ్లిక్ డే రోజు బీట్ ఆఫీసర్ చే జెండా ఆవిష్కరణ

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-మండల కేంద్రంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసు వద్ద సోమవారం 77వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టేకులపల్లి ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎండీ ముక్తార్ హుస్సేన్ సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా... త్వరలో రిటైర్మెంట్ లో ఉన్న మండలంలోని ముత్యాలంపాడు ఫారెస్ట్ బీట్ అధికారి సున్నం నాగేష్ చే జాతీయ జెండాను గౌరవప్రదంగా ఆవిష్కరించామని చెప్పారు. సున్నం నాగేష్ జనవరి 1988లో ఫారెస్ట్ అధికారిగా జాయిన్ అయ్యారని, మార్చి 31 2026 తన రిటైర్మెంట్ ఉన్నట్లు రేంజ్ అధికారి తెలిపారు. సున్నం నాగేష్ ఫారెస్ట్ శాఖలో విధులు సక్రమంగా నిర్వహించే వారని, ఆయన అందరికీ ఆదర్శమని అన్నారు. గణతంత్ర వేడుకల్లో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, బీ శ్రీను, ఎం, హాతీరాం, బీ దేప్సింగ్, బీట్ ఆఫీసర్లు ఎస్ నాగేష్, బీ రాంసింగ్, బీ శ్రీలత, బీ పవన్ కుమార్, బీ రాంమూర్తి, బీ లక్పతి, బీ అనిత, బీ రవి, డేటా ఆపరేటర్ బలరాం పాల్గొన్నారు.



# అశ్వారావుపేటలో ఘనంగా రిపబ్లిక్ డే

-ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే
-ప్రభుత్వ ఆఫీసులలో ఆవిష్కరించిన అధికారులు
-ప్రెస్ క్లబ్ లో ఘనంగా ఆవిష్కరణ







**అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)–** గణతంత్ర దినోత్సవ సందర్భంగా అశ్వారావుపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు, ఎమ్ఆర్ఓ కార్యాలయం, మున్సిపల్ ఆఫీసు, ప్రెస్ క్లబ్ తదితర అన్ని రకాల ఆఫీసుల్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో ప్రతినిధులు జెండాను రెప్పించి,స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు అర్పించారు. ఎమ్ఆర్ఓ కార్యాలయంలో మండల్ రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో, మున్సిపల్ ఆఫీసులో మున్సిపల్ కమిషనర్ పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ప్రెస్ క్లబ్?లో స్థానిక విలేకరులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజలు మంచి సంఖ్యలో పాల్గొన్నారు. దేశ ఐక్యత, స్వాతంత్ర్య సందేశాలు ప్రజలకు తెలియచేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ "భారత రాజ్యాంగం మన దేశ జీవనాంగం. దీనిని గొప్పగా గూర్చి చెప్పుకునే రోజు రిపబ్లిక్ డే" అని తెలిపారు. అదేవిధంగా గణతంత్ర దినోత్సవంసందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూభారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించిందని ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా ఉండాలంటే ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను పాటించాలన్నారు స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానీయుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

## దమ్మపేటలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు..

-రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



దమ్మపేట సూర్య (మేజర్న్యూస్)–దమ్మపేటలో 77వ గణతంత్ర వేడుకలు సోమవారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో అధికారుల కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ లో హౌస్ ఆఫీసర్ సాయి కిషోర్ రెడ్డి, మండల అభివృద్ధి కార్యాలయంలో అభివృద్ధి అధికారి రవీంద్రారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ రాము నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ రామ్ నరేష్ యాదవ్, జిసిసి కార్యాలయంలో మేనేజర్ పాపారావు, స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి సంజీవరావు, డిసిసిబి కార్యాలయంలోసెక్రటరీ, కోపరేటివ్ కార్యాలయంలో సెక్రటరీ శ్రీనివాస్, స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చెన్నశెట్టి చిట్టిబాబు, స్థానిక జ్యుడీషియల్ కోర్టులో జడ్జి భవాని, జాతీయ పతాకా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నం శెట్టి యుగంధర్, సీనియర్ నాయకుల అత్తులూరి వెంకటరామారావు, కక్కిరాల రమేష్, టిఆర్ఎస్ నాయకులు ధారా యుగంధర్,తదితరులు పాల్గొన్నారు.

## కేటీపీఎస్ 5, 6 దశలలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– కేటీపీఎస్ 5, 6 దశల చీఫ్ ఇంజనీర్ ఎం . ప్రభాకర రావు ఆధ్వర్యంలో కేటీపీఎస్–6వ స్టేజి అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ లో 77 వ భారత ఘనతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొన్న చీఫ్ ఇంజనీర్ ఎం. ప్రభాకర రావు ప్రసంగిస్తూ సుమారు 90 సంవత్సరాల పాటు మన జాతీయ నాయకులు, భారత ప్రజలు ఎన్నో పోరాటాలు చేసి, ఎందరో ప్రాణ త్యాగం చేయటం ద్వారా భారత దేశానికి స్వాతంత్ర్యం సముపార్జించి పెట్టటం జరిగినదన్నారు. తదనంతరం భారత దేశ కాలమాన పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగ రచన చేసి ఈ రోజున అమలులోకి తీసుకు రావటం జరిగినదని, ఇది ఎందరో వీరుల త్యాగ ఫలితమని కొనియాడారు. ఆ అమరుల త్యాగం వృధా పోకుండా మనమందరం కష్టపడి పనిచేసి సంస్థ అభివృద్ధిలో అలాగే రాష్ట్ర అభివృద్ధిలో అలాగే దేశ అభివృద్ధిలో భాగ స్వాములవ్వటమే గాక సమాజంలోని బడుగు, బలహీన వర్గాల వారికి మన వంతు సాయం అందించాలని, అదే మనం ఆ త్యాగధనులకు ఇచ్చే ఘననివాళి అని పేర్కొన్నారు. అలాగే కేటీపీఎస్–5,6 దశలలోని పలు విభాగాల అధికారులు, ఇంజనీర్లు, కార్మికులు, ఆర్టిసన్ ల పనితీరును మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ లు టి. సత్యనారాయణ, పి. కృష్ణ, మోక్షవీర్, డివై.సి.సి.ఏ పి.రామారావు, ఇంచార్జ్ ఎస్ఈ లు డి. వరప్రసాద్, ఎన్.రాంబాబు, ఎస్ పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ చంద్రశేఖర్, ఆర్ఐ డి.కిరణ్, వెల్ఫేర్ ఆఫీసర్ భాగం. రాధాకృష్ణ,ఇంజనీర్ల, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఇంజనీర్లు, కార్మికులు, అధికారులు, ఆర్టిసన్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మేడారంకు బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

– మహిళలు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా ప్రయాణించండి



ఇల్లందు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్) – ఇల్లందు నుండి మేడారం సమ్మక్క– సారక్క జాతరకు వెళ్లే బస్సులను ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం స్థానిక బస్టాండ్లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని అక్కచెల్లెళ్ల కోసం మహాలక్ష్మి పథకం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. మేడారం జాతరకు వెళ్లే ప్రతి మహిళ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లయ్య, ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ మాట్లాడుతూ ఖమ్మం నుండి మేడారంకు బయలుదేరే ప్రతి బస్సు ఇల్లందు, గుండాల మీదుగా వెళుతుందని, భక్తుల సౌకర్యార్థం బస్సు వనదేవతల గద్దెల వద్దకు వెళుతుందని తెలిపారు. అదేవిధంగా ఇల్లందు బస్టాండ్ లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా త్రాగునీరు, ఎవరైనా అనారోగ్యానికి గురి అయితే వైద్యం తో పాటు ఉచితంగా మందుల సరఫరా, మరుగుదొడ్ల సౌకర్యం ఇలాంటివి ఏర్పాటు చేశామని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో నివసిస్తున్న ప్రతి మహిళ ఆధార్ కార్డు చూపి ఉచితంగా ప్రయాణం చేయవచ్చునని అన్నారు. ఖమ్మం నుండి జాతర ముగిసే వరకు 31 బస్సులు తిరుగుతూనే ఉంటాయని, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతర బస్సుల ఇన్చార్జి మెరుగు రవీంద్రనాథ్, ఇల్లందు డిపో ఇన్చార్జి ఎన్ వి. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం భక్తులకు అందుబాటులో ఆర్టీసీ సేవలు

-ఆర్టీసీతో సురక్షిత ప్రయాణం..సుఖమయ దర్శనం
-మేడారం జాతరకు వెళ్లే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయండి
-కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరకు వెళ్లే భక్తుల కోసం కొత్తగూడెం ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులను సోమవారం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. స్థానిక బస్టాండులో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన బస్సులకు పచ్చజెండా ఊపి ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర సమయంలో భక్తులకు ఎటువంటి రవాణా ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ యాజమాన్యం ముందస్తుగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ప్రైవేట్ వాహనాల కంటే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడం ఎంతో సురక్షితమని, భక్తుల రద్దీకి అనుగుణంగా మరిన్ని బస్సులు నడపాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా కార్మికులు, పేద ప్రజలు అధిక సంఖ్యలో ఈ జాతరకు తరలివెళ్తారని, వారి సౌకర్యార్థం బస్టాండ్?లో తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని సూచించారు. జాతర ముగిసే వరకు నిరంతరం బస్సు సర్వీసులు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి, మెకానిక్ ఫోర్ మెన్ వాకా వెంకటేశ్వర్లు, వై నాగేశ్వర్ రావు, కె మోహన్ రావు, విజయలక్ష్మి, ఎంప్లాయిస్ యూనియన్, సిపిఐ నాయకులు కందుల భాస్కర్, గెద్దాడు నగేష్, యూసుఫ్, ధర్మరాజు, అన్నెం లక్ష్మీనారాయణ, మిర్యాల రాములు తదితరులు పాల్గొన్నారు.



## వాసవీ క్లబ్ ఆద్వర్యంలో గణతంత్ర దినోత్సవం

-నిరుపేదలకు చీరలు పంపిణీ



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–మణుగూరు వాసవీ క్లబ్ ఆద్వర్యంలో స్థానిక వాసవీ సురక్ష బస్టాండ్ వద్ద సోమవారం 77వ రిపబ్లిక్ డే సందర్భంగా వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ దోసపాటి వెంకటేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. అనంతరం నిరుపేదలకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ మిట్టపల్లి శ్యామ్, వైస్ ప్రెసిడెంట్ కే. గౌరీ శంకర్, సెక్రటరీ కిషోర్, ట్రెజరర్ సూర్యనారాయణ, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో– ఆర్డినేటర్స్ కడవెండి విశ్వనాథ గుప్తా, బండారు నరసింహారావు, చిత్తలూరి రమేష్ బాబు, వాసవి క్లబ్స్ జిల్లా జాయింట్ సెక్రెటరీ దింటకుర్తి బ్రహ్మయ్య, క్లబ్స్ జిల్లా అవేర్నెస్ ప్రోగ్రాం ఇంచార్జ్ చిట్టూరి శేషు కుమార్, కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మణుగూరు దోసపాటి నాగేశ్వరరావు, మోహనరావు, వనమా లక్ష్మి నారాయణ గుప్తా, కే స్వరాజ్యం, పలువురు పట్టణ వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎందరో త్యాగదనుల పోరాట ఫలితమే స్వతంత్రం

– భారతదేశ నిర్మాణంలో రాజ్యాంగం పాత్ర కీలకం

కొత్తగూడెం, సూర్య(మేజర్న్యూస్ )– పట్టణపరిధిలోని రామవరంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆవునూరి చందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ మాట్లాడుతూ ఎందరో త్యాగదనుల పోరాట ఫలితంగా భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. వచ్చిన స్వతంత్ర భారతదేశన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకోవడం కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించి దేశానికి అందించారని కొనియాడారు. గొప్ప రాజ్యాంగము అమల్లోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మయిన్, ఈశ్వరయ్య, సూరిబాబు, గౌస్, తుంగ రాజు, గడప రాజయ్య, పెంట్రాజ్, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, తిరుపతి, రాజేష్, రాజేందర్, పూర్ణ, రాజేష్, చందు, టార్జన్ పాల్గొన్నారు.



# రాజ్యాంగ పరిరక్షణతోనే ప్రజాస్వామ్యానికి భద్రత

**-ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**
**-సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కొత్తగూడెంలో ఘనంగా గణతంత్ర వేడుకలు**





**కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్)** -రాజ్యంగా పరిరక్షణతోనే ప్రజాస్వామ్యానికి భద్రత ఉంటుందని, ప్రస్తుత పరిస్థితిలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతీ భారతీయ పౌరిడిపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. 77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిపిఐ, ప్రజాసంఘాలు, పంచాయతీ పాలకవర్గా, ఉద్యోగ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గవ్యాప్తంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు గ్రామ పంచాయతీ కార్యాలయాలు, కార్మికుల అడ్డాలు, బస్తీ సెంటర్లు, పార్టీ కార్యాలయాల్లో పర్యటించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్లే దేశంలోని అణగారిన వర్గాలకు హక్కులు లభిస్తున్నాయని, ఆ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల కోసం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం రాజీలేని పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. దేశ సమగ్రతకు, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచే గణతంత్ర స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ చాటాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్య ప్రజల నుంచి పట్టణాల్లోని కార్మికుల వరకు అందరి సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, భూక్య దస్రు, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు, నాయకులు వంగ వెంకట్, నేరెళ్ల రమేష్, గెద్దాడు నగేష్, యూసుఫ్, ధర్మరాజు, సత్యనారాయణాచారి, రత్నకుమారి, షాహీన్, విజయలక్ష్మి, కైసర్, మిర్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

# గణత్రంత్ర విలువలు పరిరక్షణే భారతీయుల ప్రధాన బాధ్యత

**-జి ఎం దుర్గం రామచందర్**





మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిఎం ఆఫీస్ లో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ పాల్గొన్నారు. ముందుగా భరత మాత, జాతి పిత గాంధీజీ మరియు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్కౌట్స్ అండ్ గైడ్స్, సింగరేణి సెక్యూరిటీ విభాగం, ప్రైవేట్ సెక్యూరిటీ విభాగం మరియు వివిధ పాఠశాలల కలర్ పార్టీలచే గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం జనరల్ మేనేజర్ ప్రసంగిస్తూ దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహానుబావులు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి దాదాపు 200 సంవత్సరాలు మన దేశాన్ని పాలించిన బ్రిటిష్ పాలకుల నుండి విముక్తి పొంది 1947 లో ఆగస్ట్ 15 న భారత దేశానికి స్వాతంత్రం సాదించుకోవడం జరిగిందన్నారు. స్వాతంత్రం వచ్చాక 1950 జనవరి 26 న మన దేశం గణతంత్ర దేశంగా అవతరించిందని, అదే రోజున మహా మేధావి భారత రత్న డా.బి ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలులోకి రావడంతో మన దేశ ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికత్వం, సౌభ్రాతృత్వంతో ఎంతో సఖ్యతగా, సగర్వంగా జీవించగలుగుతున్నామన్నారు. ఎందరో మహనీయుల త్యాగాలతో లభించిన ఈ స్వేచ్ఛా స్వాతంత్రాలను అనుభవిస్తున్న మనం భారత దేశ రాజ్యాంగానికి బద్ధులమై దేశ అభివృద్ధికి త్రికరణ శుద్ధిగా పాటు పడతామని ఈ పర్వ దినాన ప్రతిజ్ఞ పూని ఆ దిశగా ముందడుగు వేయవలసిన బాధ్యత భారతీయులమైన మన అందరి పైన ఉందన్నారు.ఈ రోజు మనందరం ఇంత ఆనందంగా, ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నామంటే ముఖ్య కారణం మనందరికీ జీవనోపాధి కల్పిస్తున్న మన సింగరేణి సంస్థ మాత్రమే ప్రధాన కారణం అని మనందరికీ తెలుసన్నారు.సింగరేణి మన రాష్ట్ర ప్రగతిలో, రాష్ట్రానికి ఆదాయం సమకూర్చడంలో ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తున్న విషయం కూడా మనందరికీ తెలుసని.. మనమందరం 2025-26 సంవత్సరానికి సంబంధించిన కంపెనీ స్థాయి వార్షిక లక్ష్యమైన 72 మిలియన్ టన్నులు బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి చేయాలని కోరారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** - మండలంలోని వెంకటేశ్వర కాలనీ గ్రామపంచాయతీ పరిధిలో 2 వార్డులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్ ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవాన్ని వేడుకలను పురస్కరించుకొని, రెండో వార్డ్ మెంబర్ కలవల మానస జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ యొక్క కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ టి.పి.సి.సి సభ్యులు మరియు సమిధాన్ బచావో మెంబర్ జే.బీ శౌరి, ఓ.బి.సి జిల్లా అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు, కొత్తగూడెం టౌన్ కన్వీనర్ మహమ్మద్ గౌస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గడ్డం రాజశేఖర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈరోజు ఎంతో ప్రత్యేకమైన రోజు అని మానవ మనుగడకు ముఖ్యమైనటువంటి అనేకమైన విషయాలను క్షుణ్ణంగా పరిశీలించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు భారతదేశానికి అందించినటువంటి ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగం భారతదేశానికి అర్పించిన రోజు. యావత్ ప్రపంచ దేశాలకు దేనికి మేము తీసుకోము మాకంటూ ఒక ప్రత్యేకమైన రాజ్యాంగాన్ని రూపొందించుకున్నామని వెలుగెత్తి చాటిన రోజు. కావున ఈ రోజున ప్రతి ఒక్కరు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించి ఈ యొక్క కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామని, భావితరాలకు ఈ యొక్క ఖ్యాతిని అందించే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండల అధ్యక్షులు పెగడ బిక్షపతి, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు కాజా బాక్స్, నయీమ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆరిఫ్, నిసార్, కరీం, యువజన కాంగ్రెస్ నాయకులు ఉర్సు శివ, మరియు వెంకటేశ్వర కాలనీ ప్రజలు ఎస్.కె గౌస్, ఎస్.కె సుభాని, లావుడియా రాము, కలవల మల్లేష్, బాబా, షేక్ షాను, కాటి సందీప్, కాటి సంతోష్, శశి వర్ధన్, అఫ్రోజ్, షేక్ హర్షత్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



గుండాల, సూర్య (మేజర్ న్యూస్) -మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామ పంచాయతీ పరిధిలో గల గ్రామాలలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఖాసీం, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బాలరాజు, పోలీస్ స్టేషన్లో ఎస్సై సైదా రాహుఫ్, గుండాల గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సీతారాములు, ప్రగతి విద్యాలయంలో కరస్పాండెంట్ తాటిపల్లి సత్యనారాయణ, ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులు మనీష్ రెడ్డి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. వివిధ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు, వివిధ కళాశాలల్లో, పాఠశాలల్లో ఆయా కళాశాల ప్రిన్సిపాల్ లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయా పార్టీల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తితో నడుచుకోవాలి

**– జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)- రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని అన్నారు. స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల వెనక ఎంతో మంది



పోరాటయోదుల త్యాగం దాగి ఉన్నదని గుర్తు చేసారు. తమవంతు బాధ్యతగా దేశసేవ కోసం పాటుపడాలని, పోలీసు అధికారులు, సిబ్బంది తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించి పోలీస్ వ్యవస్థకు పేరు, ప్రతిష్టలు తీసుకురావడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఎస్బి ఇన్స్ పెక్టర్ శ్రీనివాస్, జిల్లా కార్యాలయ అధికారులు, సిబ్బంది, ఆర్ఐలు, సీఐలు, ఎస్సైలు, జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దమ్మపేట సగర (ఉప్పర) కులస్తుల క్యాలెండర్ ఆవిష్కరణ

దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)- మండలానికి చెందిన సగర (ఉప్పర) కులస్తులు రూపొందించిన నూతన క్యాలెండర్?ను గండుగులపల్లిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో ప్రతి కులం తన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ ముందుకు సాగడం ఎంతో అవసరమని అన్నారు.కుల సంఘాలు ఐక్యతతో పనిచేస్తే సామాజిక ఆర్థిక అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని పేర్కొన్నారు.సగర (ఉప్పర) కులస్తుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని భవిష్యత్తులో అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సగర సంఘ మండల అధ్యక్షులు కొడిపాక మల్లేష్ సాగర్, కోశాధికారి గండికోట వెంకటేశ్వరరావు, పందేటి వెంకయ్య, పెరుమాళ్ళ కృష్ణమూర్తి, పందేటి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# పోలంపల్లి గ్రామంలో రక్తదాన శిబిరం

## -రక్త దానం చేసిన పోలంపల్లి..సర్పంచ్ హేమలత



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేటకారేపల్లి జనవరి 26ఊ మండలం పోలంపల్లి గ్రామంలో సోమవారం సర్పంచ్ర ధారావత్ హేమలత బాలాజీ ఆధ్వర్యంలోఆశ్రయ స్వచ్ఛంద సంస్థ మెగా రక్తదాన శిబిరం ను నిర్వహించింది.యూపీఎస్ పోలంపల్లి నిర్వహించిన రక్తదాన శిబిరంలో సర్పంచ్ ధారావత్ హేమలత, అవ భర్త బాలాజీ లు స్వయంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు.తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదానం చేయాలని ఉద్దేశంతో పోలంపల్లి యువత,సర్పంచ్ ధారావత్ హేమలత ఉమ్మడిగా నిర్ణయించు కొని గణతంత్ర దినోత్సవంన మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించి నారు.సర్పంచ్ హేమలత మాట్లాడుతూ..తల సేమియా వ్యాధిగ్రస్తులకు నిత్యము రక్తం ఎంతో అవసరం వారి జీవన ప్రమాణాలు పెంచడానికి యువత ముందుకు రావడం ఎంతో అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోతు సర్వన్,మాజీ సర్పంచ్ ధారావత్ బద్రు నాయక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కళ్యాణ్, నవీన్,గ్రామ పెద్దలు భూక్యబద్రు,వినాయక్, మునీరామ్,లక్ష్మణ్, సూరపాక స్వామి,వర్స మోహన్,ఈసం సునీత, అలెం ప్రభాకర్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అందుకుంటున్న బావు సింగ్

## -సింగరేణి మండల అధికారులకు ఉత్తమ సేవ అవార్డులు..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి జనవరి 26ఊసింగరేణి మండలానికి చెందిన అధికారులు ఉపాధ్యాయులు తమ రంగంలో ఉత్తమ సేవలు అందించి నందుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉన్నతాధికారుల చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందుకున్నారు. కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా పనిచేస్తున్న నాగరాజకుమారి, సింగరేణి పంచాయతీ సెక్రెటరీ నెహ్రు కలెక్టర్, సీపీ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న అజ్మీర శివ నాయక్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ చేతుల మీదుగా అందుకున్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంస్థ కు అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఉత్తమ సింగరేణియన్ అవార్డును భాగ్యనగర్ తండా కు చెందిన గుగులోత్ బావుసింగ్ కు సంస్థ సిఎండి కృష భాస్కర్ చేతుల మీదుగా అందుకున్నారు. పోస్ట్ ఆఫీస్ లో ఉత్తమ సేవను అందించినందుకు గాను మాణిక్యారం డిపిఎం బుసరాజు రామకృష్ణ, బోటి తండా బిపిఎం ఐ సాయి, కారేపల్లి ఏబిపియం రియాజ్ లు పోస్టల్ జిల్లా సూపర్నిటెండెంట్ వీరభద్ర స్వామి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు ఉత్తమ అవార్డులు అందుకున్న అధికారులు ఉపాధ్యాయులను ఆయాశాఖల ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

# గ్రామపంచాయతీ సర్పంచ్,గ్రామ సెక్రెటరీ
# 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జెండా ఆవిష్కరించారు

## – సందర్భంగా పోలీస్ ఉద్యోగి దంపతులు అంగన్వాడీ పిల్లలకు ఇంగ్లీష్ నేర్చుకోవడానికి పుస్తకాలను పంపిణీ చేశారు. అంగన్వాడి కేంద్రాలకు కుర్చీలు ఇంగ్లీష్ పుస్తకాలు పంపిణీ..







**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి జనవరి 26ఊ మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రేగులగూడెం గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ ఆఫీసు నందు మువ్వల మువ్వన్నెల జెండాను ఎగరవేసిన గ్రామ సర్పంచ్ గ్రామ సెక్రెటరీ ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రాబోవు భవిష్యత్తు కాలంలో మన గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని ఈ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రజలకు తెలియజేస్తున్నాను.ఈ గణత ంత్ర దినోత్సవం రోజు రేగులగూడెం గ్రామానికి చెందిన కానిస్టేబుల్ నల్లగోర్ల కృష్ణ లావణ్య దంపతులు అంగన్వాడి కేంద్రాలకు కుర్చీలను వితరణగా అందజేశారు.అంగన్వాడీ కార్యకర్తలకు నాలుగు కుర్చీలు అంగన్వాడీలో చదువుకుంటున్న పిల్లలకు 10 కుర్చీలను బహుమతిగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీ వార్డు మెంబర్లు మండల జిల్లా నాయకుడు అడ్డగోడ ఐలయ్య మధ్యపోయిన కోటయ్య రెడ్డెబోయిన కోటి, వెంకటేశ్వర్లు,రొట్టెమాకరేవు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి సుబ్బారావు గ్రామస్తులు అభిమానులు పాల్గొన్నారు

# ఆటలతోనే ఆరోగ్యం ఐక్యమత్యం

## -తొడితలగూడెంలో క్రికెట్ పోటీలు ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి జనవరి 26ఊసింగరేణి మండల పరిధిలో ఆరోగ్యంతో పాటు ఐకమత్యం బలపడుతుందని వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ అన్నారు. సోమవారం కారేపల్లి మండల పరిధిలోని తోడితలగూడెం సర్పంచ్ బానోత్ ప్రియాంక కుమార్ ఆధ్వర్యంలో నాలుగు మండల స్థాయి క్రికెట్ పోటీలను ఏర్పాటు చేశారు.ఈ పోటీలను మాజీ వైరా ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆటలు ఆడడం ద్వారా ఆరోగ్యంగా ఉండటమే కాకుండా మానసిక శారీరక దృఢంగా ఉంటారన్నారు.గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తి చాటుకోవాటం ముఖ్యమని క్రీడాకారులకు సూచించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ప్రియాంక కుమార్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజ్మీర వీరన్న, భూక్యా రాం కిషోర్, వాంకుడోత్ విజయ్, గుగులోతు హరు. రవి, రాహుల్, సుజాత, కళ్యాణ్, సుధాకర్, థామస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి చట్టం సమగ్రంగా అమలు చేయాలి..

## -ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రభుత్వాల పైన పోరాడుతాం,-ప్రతిజ్ఞ చేసిన పాలకవర్గం



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి జనవరి 26ఊమండలంలోని గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం సింగరేణి మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటం ముందు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. కేంద్రం తీసుకొచ్చిన జి రాంజీ బిల్లు రద్దు చేయాలని, రాజ్యాంగం అమలైన రోజు రాజ్యాంగ విలువలు పరిరక్షిస్తామని,దేశ సమైక్యత సమగ్రతలు కాపాడుతామని పాలకవర్గం ప్రతిజ్ఞ చేసింది.వ్యవసాయ కూలీలకు నష్టదాయకమైన జీరాంజీ బిల్లు రద్దు చేయాలని,మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ 2005 చట్టం సమగ్రంగా అమలు చేయాలని,కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతామని, ప్రజలను చైతన్యం చేస్తూ పోరాడుతామని ప్రతిజ్ఞ చచేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు కేసగాని ఉపేందర్, యనమనగండ్ల రవి, సంఘం నాయకులు షేక్ సైదులు, పాసిని నాగేశ్వరరావు, భూక్య రమేష్, వెంకటేశ్వర్లు, జయసుధ,నిర్మల, నాగమణి,నీలిమ,శ్రీను వివిధ గ్రామాల సర్పంచ్ లు,ఉపసర్పంచులు, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చింతకాని మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు....

### -జాతీయ జెండా ఎగరవేసిన నూతన సర్పంచులు....



చింతకాని పోలీస్ స్టేషన్లో ఎస్సై వీరేందర్

**చింతకాని సూర్య మేజర్ న్యూస్ :** చింతకాని మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం నందు ఎమ్మార్వో బాబ్జి ప్రసాద్ 77వ భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో చుంచు శ్రీనివాసరావు ప్రభుత్వ హాస్పిటల్ లో డాక్టర్


తాసిల్దార్ బాబ్జి ప్రసాద్


వ్యవసాయ అధికారి మానస

ఎండి అల్తాఫ్,వ్యవసాయ కార్యాలయంలో మానస చింతకాని సొసైటీ ఆవరణలో సీఈవో నారగాని శ్రీనివాసరావు చింతకాని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై వీరేందర్ లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. చింతకాని గ్రామంలో సర్పంచ్ కిలారు మనోహర్ బాబు లచ్చగూడెం గ్రామంలో కొప్పుల రజిని గాంధీనగర్ గ్రామంలో సర్పంచ్ ఓర్స్ వీరభద్రం పందిళ్ళపల్లి గ్రామంలో వత్సవాయి పద్మ బొప్పారం గ్రామంలో ఎస్ కె రహమతుల్లా నాగులవంచ గ్రామంలో నారగాని రాంబాయి సీతంపేట గ్రామంలో ఆళ్ల మణెమ్మ రామకృష్ణాపురం గ్రామంలో గాదె నాగలక్ష్మి జగన్నాధపురం గ్రామంలో తాళ్లూరి స్వప్న లు జాతీయ జెండాను ఎగురవే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం అందరికీ ఉందన్నారు. ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు .భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు. స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం,అహింస,శాంతి, సంఘీభావం,సార్వత్రిక సౌభ్రాతృత్వం యొక్క గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నారన్నారు .ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ సిబ్బంది ఐకెపి అంగన్వాడి ఏఎన్ఎం ఆశ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


చింతకాని ఆరోగ్య కేంద్రంలో జెండాను ఆవిష్కరిస్తున్న డాక్టర్ అల్తాఫ్


మండల పరిషత్ కార్యాలయంలో ఎండిఓ చుంచు శ్రీనివాసరావు


చింతకాని సొసైటీ సీఈవో నారగాని శ్రీనివాసరావు

# ఏదులాపురం మున్సిపాలిటీని రోల్ మోడల్‌గా తీర్చుదిద్దుతా...

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**-అర్హులైన ప్రతి పేదవానికి ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు**

**-ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలో రూ. 2.5 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):** రాబోయే రోజుల్లో ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన (రోల్ మోడల్) మున్సిపాలిటీగా తీర్చుదిద్దడమే తన లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో సుమారు రూ. 2.5 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సి.సి. రోడ్లు, డ్రైనేజీ పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపనలు చేశారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి, కోట నారాయణపురంలో రూ. 22.6 లక్షలతో సి.సి. డ్రైను నిర్మాణానికి, ఎస్సీ, బీసీ కాలనీలో రూ. 72 లక్షల వ్యయంతో అంతర్గత సి.సి. రోడ్లు, డ్రైన్ల పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే గుదిమళ్ళలో రూ. 44.55 లక్షలతో, ఇందిరమ్మ కాలనీ-1లో రూ. 75.85 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సి.సి. రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. వీటితో పాటు నంద్యాతండాలో రూ. 26.55 లక్షల వ్యయంతో డ్రైన్లు, జంగాల కాలనీలో రూ. 14.10 లక్షలతో సి.సి. రోడ్లు, డ్రైన్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ, ఏదులాపురం మున్సిపా లిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే పూర్తి బాధ్యతను తాను తీసుకుంటున్నట్లు తెలిపారు. పేదవాని కష్టం తెలిసిన ప్రభుత్వం తమదని, అందుకే అర్హులైన ప్రతి పేదవానికీ ఇళ్లతో పాటు ఇళ్ల స్థలాలు కూడా ఇస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం





రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. గత ప్రభుత్వం రైతు బంధు కింద రూ. 10 వేలు మాత్రమే ఇస్తే, తమ ప్రభుత్వం రైతు భరోసా కింద రూ. 12 వేలు అందిస్తూ రైతులకు అండగా నిలుస్తోందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల దీవెనలు తమ ప్రభుత్వంపై ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# అమరవీరుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వతంత్రం......

### -నేరడ సర్పంచ్ దూసరి నేతాజీ గౌడ్

**చింతకాని సూర్య మేజర్ న్యూస్ :-** బ్రిటిష్ వలసవాదుల పాలన నుండి దేశాన్ని విముక్తి చేయడం కోసం జరిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని తమ ప్రాణాలను తృణప్రాయంగా పెట్టి అమరులైన అమరవీరుల త్యాగ ఫలితశీగానే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని నేరడ గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ అన్నారు. నేరడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో 77వ, గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం గ్రామంలో గల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని దేశ స్వాతంత్రం కోసం గాంధీజీ, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి ఎంతోమంది త్యాగధనులు పోరాడారని కొనియాడారు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశం తో పాటు యావత్ ప్రపంచం గర్వించే విధంగా 1950 జనవరి 26న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. భారత రాజ్యాంగం వల్లనే దేశంలో ప్రస్తుతం చట్టాలు నడుస్తున్నాయని చెప్పుకొచ్చారు. భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కూడా ఏర్పాటయిందని ఆయన అన్నారు. భారతదేశం ఉన్నంతకాలం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని నేతాజీ కొనియాడారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కోట బాలేష్ హైస్కూల్ హెచ్ఎం శ్రీనివాసరావు మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు వార్డు సభ్యులు అన్నపురెడ్డి వెంకటేశ్వర్లు అమడాల వెంకటేష్ పుల్లయ్య అనసూయ పంచాయతీ కార్యదర్శి అర్జున్ చెవుల తిరుపతిరావు మట్ట చిన్న సైదా గోగుల ఆది తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్-2843) ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### -జాతీయ జెండా ను ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్,-ముఖ్య అతిథులుగా పాల్గొన్న టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు

**ఖమ్మం, మామిళ్ళగూడెం సూర్య మేజర్ న్యూస్**

స్థానిక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఖమ్మం ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో జరిగిన,ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దేశ గౌరవానికి ప్రతీక అయిన మువ్వన్నెల జెండాను ఆయన ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ వేడుకలకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ -- హెచ్ 2843) ఖమ్మం జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి నానాబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నాగేష్, టిబిజేఏ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్త మరియు జిల్లా వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్స్ జిల్లా అధ్యక్షులు అమర బోయిన ఉపేందర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన హక్కులు, బాధ్యతలపై అవగాహన కలిగి ఉండాలని, పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభమైన మీడియా పాత్ర అత్యంత కీలకమని, సమాజంలోని సమస్యలను నిబద్ధతతో వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమం అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. చివరగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ కార్యక్రమానికి హాజరైన అతిథులకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేయడంతో వేడుకలు ఘనంగా ముగిశాయి.ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి కుంభం రవికుమార్,టీ.బీ.జే.ఏ జిల్లా కోశాధికారి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు





ఎలుగోటి వెంకట్, పట్టణ ఉపాధ్యక్షులు షేక్ సొందుమియా, కార్యదర్శి నాయిని స్వాతి, సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు, ప్రెస్ క్లబ్? ఉపాధ్యక్షులు గౌరవరపు జగదీష్, దునక శ్రీను, ప్రసాద రావు, సహాయ కార్యదర్శి కరాటే వేణు, మొగలి నాగేశ్వరరావు, తానంగి బిక్షం, ఈ.సి రాంబాబు, పాగా యోనా మరియు ఫెడరేషన్ నాయకులు సుదగాని కరుణాకర్, కుమార్, కప్పల మధు, కళ్లేపల్లి లింగయ్య, నలమాస్ మహేష్, కె.నాగకృష్ణ, వి.నరేష్, పి.సంతోష్ కుమార్, టి.రామక్రిష్ణ, కె.నాగరాజు, సి.హెచ్. పూర్ణ చందర్, అల్లావుద్దీన్, మధు బంక, ఎల్.రామ్మూర్తి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి









**ఖమ్మం (సూర్య బ్యూరో):** 77వ భారత గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సోమవారం జిల్లా కలెక్టర్, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఖమ్మం అటవీ శాఖ శకటం - ప్రజా భాగస్వామ్యంతో అటవీ సంరక్షణకు కొత్త దిశ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈరోజు పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన వేడుకల్లో ఖమ్మం జిల్లా అటవీ శాఖ రూపొందించిన ప్రత్యేక శకటం ఆకర్షణీయంగా నిలిచింది. ఈ శకటం సంప్రదాయ అటవీ సంరక్షణ విధానాలకు భిన్నంగా, ప్రజలను అటవీ నుంచి దూరంగా ఉంచడం కాకుండా వారిని భాగస్వాములుగా చేసుకుని అటవులను రక్షించే విధానాన్ని ప్రతిబింబిస్తోంది.ఖమ్మం జిల్లాలో గతంలో అటవులు అక్రమ ఆక్రమణలు, జీవనోపాధి అవకాశాల కొరత, అటవులపై ఆధారపడే సమాజాలకు స్థిర ఆదాయం లేకపోవడం వంటి సవాళ్లను ఎదుర్కొన్నాయి. ప్రజలకు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు లేకపోవడంతో అటవులపై ఒత్తిడి పెరిగింది.ఈ పరిస్థితిని మార్చేందుకు ాజజఖీ సువర్ణ గారి మార్గదర్శకత్వంలో, జజఖీ డా. భీమా గారి నేతృత్వంలో, ఖమ్మం అటవీ శాఖ వన సంరక్షణ సమితులు (ఖూా) మరియు మహిళా స్వయం సహాయక సంఘాలతో కలిసి "నియంత్రణ" విధానం నుంచి "సహకారం" విధానానికి మారింది.

**శకటంలో ప్రదర్శించిన ముఖ్య అంశాలు:**

సహజంగా రాలిన ఆకులతో తయారైన విస్తర్లు,మహిళా సంఘాలు తయారు చేస్తున్న పత్తి వత్తులు,బాంబూ ఆధారిత జీవనోపాధి కార్యక్రమాలుపులిగుండాల ఈకో-టూరిజం వంటి పర్యావరణానుకూల




ఉపాధి అవకాశాలుఈ కార్యక్రమాల ద్వారా అటవులను నాశనం చేయకుండా, అటవుల నుంచే స్థిర ఆదాయం పొందే అవకాశాలు కల్పించబడుతున్నాయి. ఆదాయం మరియు సంరక్షణ కలిసివచ్చినప్పుడు ప్రజలే అటవులను రక్షించే స్థితి ఏర్పడుతోంది. ఇదే "ఖమ్మం మోడల్" అటవీ సంరక్షణ ం జీవనోపాధి ం మహిళా సాధికారత ం ఈకో-టూరిజం సమన్వయం.పులిగుండాల ఈకో-టూరిజం ఈ మోడల్?కు ఉత్తమ ఉదాహరణగా నిలుస్తోంది. ఇక్కడ సంరక్షణ, పర్యాటకం, స్థానిక ఉపాధి పరస్పర సహకారంతో ముందుకు సాగుతున్నాయి.ఖమ్మం అటవీ శాఖ ప్రజా కేంద్రిత అటవీ నిర్వహణకు కట్టుబడి ఉంది."ప్రజలు అభివృద్ధి చెందితేనే అటవులు నిలుస్తాయి" అనే సందేశాన్ని ఈ శకటం ద్వారా తెలియజేస్తోంది.

## ఖమ్మం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి











**ఖమ్మం (సూర్య బ్యూరో):** 77వ భారత గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు కలెక్టర్, క్యాంపు కార్యాలయంలోని మహాత్మాగాంధి విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### - ఖమ్మం ప్రెస్ క్లబ్ గణతంత్ర దినోత్సవంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి




**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**-రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దగ్గుబాటి మాధవరావు అధ్యక్షతన టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఖదీర్, శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో రాజ్యాంగం తో పాటు రాజ్యాంగ వ్యవస్థలు, ప్రజాస్వామ్యం సందిగ్ధావస్థలో పడ్డాయని ఆవేదన వెలిబుచ్చారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సార్వభౌమాధికారం, సామ్యవాద, లౌకికతత్వాలు లోపిస్తున్నాయన్నారు. ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా సిద్ధించిన స్వాతంత్రానికి సార్ధకత చేకూర్చాలనే సంకల్పంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు. భావి భారత ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రూపొందించిన రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థల మనుగడ ప్రశ్నార్ధకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. బాధ్యతాయుతమైన పౌరులుగా ప్రతి ఒక్కరూ రాజ్యాంగ పరిరక్షణకు పూనుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ కోశాధికారిగా ఉపేందర్ ను ప్రకటించారు. గణతంత్ర వేడుకల్లో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నలుబోల మధు శ్రీ, టీబీజేఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, మానుకొండ రవికిరణ్, టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం నియోజకవర్గం అధ్యక్షులు తురగ రాజేంద్రమూర్తి, ఖమ్మం ప్రెస్ క్లబ్ కార్యదర్శి నూకల రామచంద్రమూర్తి, టీబీజేఏ కెమెరామెన్ అసోసియేషన్ నాయకులు గణేష్, ఫయాజ్, అర్షద్, నాయకులు గోపీ, కిరణ్, షకీల్, వీసారపు అంజయ్య, కోటి శివారెడ్డి, నాగేశ్వరరావు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రాలు...

**– శివాలయం జూనియర్ అసిస్టెంట్ సంపత్‌కు కలెక్టర్ ప్రశంసా పత్రం అందజేత...**

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి



ఉప ఆలయం గా ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో జూనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న బొమ్మర్ల సంపద్ అందించిన ఉత్తమ సేవలకు గాను, సోమవారం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో భద్రాద్రి కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్ చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు ప్రశంసించారు. దేవస్థానంలో జూనియర్ అసిస్టెంట్ గా తమ విధుల నిర్వహణలో అత్యంత నిబద్ధత నిజాయితీ, అంకితభావంతో సేవలందించడం, ముఖ్యంగా ప్రత్యేక సందర్భాల్లో ఉత్సవాల సమయాల్లో భక్తులకు కల్పించిన వసతి, పారిశుధ్యం, క్రమశిక్షణ నిర్వహణ చూపించిన చొరవకు అభినందనీయం అని ప్రశంసించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రభుత్వ



కార్యాలయాలు, పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన గ్రామ సర్పంచుల పర్యవేక్షణలో పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లాకావత్ లక్ష్మి పర్యవేక్షణలో కార్యదర్శి పఠాన్ యూనిస్ ఖాన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మిఠాయిలు పంపిణీ చేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పంచాయతీలో ఉత్తమ సేవలు అందిస్తున్న మల్టీపర్పస్ వర్కర్లను శాలువా కప్పి సన్మానించారు. అనంతరం పాలకవర్గం మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మారగాని అశోక్, వార్డు సభ్యులు పానుగంటి రాఘవులు, కృష్ణ, బాలు, షాజహాన్,నాగరాణి, సూర్యం, గ్రామ పెద్దలు సుగ్గుల నరసింహారావు, చల్లా పుల్లయ్య, ఆయిలూరి కృష్ణారెడ్డి, చల్లా రమేష్, పర్సా మాధవరావు, వడ్డే సత్యం, పెద్ద గౌండ్ల పుల్లారావు, యాదాల వెంకన్న, చల్లా రాంబాబు, యన్నం శ్రీను, షేక్ షర్భుద్దీన్, నసిరుద్దీన్, చెన్నారావు, సత్యనారాయణ, చెదులపల్లి రాములు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఎమ్మెస్సార్ యూత్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు బి ఆర్ఎస్ ఆఫీసులో జాతీయ జెండా ఆవిష్కరించిన ఎన్నికలు ఇంచార్జ్ ఆర్ జె సి కృష్ణ

ఇల్లందు,జనవరి26: రాజ్యాంగ ఫలాలు ప్రతీ ఒక్కరికీ అందేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని బిఆర్ఎస్ ఇల్లందు మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి గుండాల కృష్ణ పిలు పు నిచ్చారు.పార్టీ ఇల్లందు కార్యాలయంలో సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ఆయన అతిధి గా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా తొలి సారిగా పార్టీ కార్యాలయానికి వచ్చిన కృష్ణ కు శ్రేణులు ఘన స్వాగతం పలికారు అనంతరం ఆయన మాట్లాడుతూదేశ ప్రజలకు ఈరోజు చాలా ముఖ్యమైన రోజు అని అన్నారు.గణతంత్ర దినోత్సవాన్ని ప్రతీ భారతీయుడు ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారని తెలిపారు. మన దేశానికి 1947 ఆగష్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ ఆనాడు సొంత రాజ్యాంగం లేదని తెలిపారు.తరువాత రాజ్యాంగాన్ని రూపొందిం చడానికి డాక్టర్.బి ఆర్ అంబేత్కర్ అధ్యక్షతన ముసా యిదా కమిటీ నీ ఏర్పాటు చేశారని తెలిపారు.భారత దేశ రాజ్యాంగాన్ని రూపొందించడానికి రెండు



సంవత్సరాల11నెలల 18రోజుల సమయం పట్టిందని తెలిపారు. ఆతరువాత జనవరి 26,1950 న రాజ్యాంగం అమలులోకి వచ్చింది అని,అందుకే ఆనాటి నుండి దేశ వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటామని వివరించారు.మన రాజ్యాంగం ప్రపంచం లోకెల్లా అతి పెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగం అని అన్నారు.దీని వల్ల నే మనం స్వేచ్ఛగా జీవించడానికి హక్కులు కల్పించ బడ్డాయని తెలిపారు.మనం స్వేచ్ఛగా,ధ్యేయంగా జీవించడానికి మన సైనికులు,స్వాతంత్ర్య పోరాట యోధులే ముఖ్య కారణమని అన్నారు.వారి స్ఫూర్తితో రాజ్యాంగ ఫలాలు ప్రతీ ఒక్కరికీ అందేలా నేటి యువత కృషి చేయాలని పిలుపు నిచ్చారు.చిన్న రాష్ట్రాల ఏర్పాటు తో నే అభివృద్ధి సాధ్యమని అంబేత్కర్ మార్గంలోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మహత్తర ఉద్యమాన్ని నడిపి విజయం సాధించారని తెలిపారు. రాజ్యాంగం స్ఫూర్తితో రాబోయే మున్సిపల్ ఎన్నికలలో ఇల్లందు మున్సిపల్ ఓటర్లు కూడా మోసపూరిత కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు లాగా మున్సిపాలిటీ ఎన్నికలలో భారత రాష్ట్ర సమితి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారుఈ కార్యక్ర మంలో పార్టీ రాష్ట్ర నాయకులు బానోత్ హరి సిం గ్ నాయక్ జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ,జిల్లా నాయకులు భూక్య దళ్ సింగ్ నాయక్,లక్కినేని సురేందర్ రావు,ఇల్లందు పట్టణ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ జబార్, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరిచూరి వెంకటేశ్వర్లు,టిబిజికేస్ సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎస్ రంగనాథ్, పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ బర్మావత్ లాల్ సింగ్, పట్టణ సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్ జె.కె.శ్రీను,మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి,ప్రధాన కార్యదర్శి కోక్కు సరిత,ఇల్లందు పట్టణ మాజీ వార్డ్ కౌన్సిలర్లులు, ముఖ్య నాయకులు, యూత్ విభాగం,కార్యకర్తలు, భారత రాష్ట్ర సమితి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆరోగ్య సేవల నిర్వహణలో విశిష్ట ప్రతిభ

**–జిల్లా ఉత్తమ వైద్యాధికారిగా డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఎంపిక**

**ఖమ్మం (సూర్య బ్యూరో):** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ విభాగాల అధికారుల ఉత్తమ సేవల ఎంపికలో భాగంగా, ప్రజారోగ్య సేవల్లో విశిష్ట ప్రతిభ కనబరిచినందుకు డాక్టర్ రాజశేఖర్ గౌడ్ (ఐజనూ -- జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి) జిల్లా ఉత్తమ జిల్లా వైద్యాధికారిగా ఎంపికై ఘనత సాధించారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా నిరంతరం సేవలందిస్తూ, ప్రభుత్వ ప్రజారోగ్య కార్యక్రమా లను సమర్థవంతంగా అమలు చేయడంలో కీలక పాత్ర పోషించినందుకు ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు లభించింది.ఈ సందర్భంగా గౌరవనీయులు అనుదీప్ దురిశెట్టి ఐఏఎస్, ఖమ్మం జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఉత్తమ జిల్లా వైద్యాధికారి అవార్డును స్వీక రించారు. జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి జిల్లా ఆసుపత్రుల వరకు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో జిల్లా వైద్య శాఖ సమర్థంగా పనిచేస్తోందని కలెక్టర్ ఈ



సందర్భంగా ప్రశంసిం చారు.అవార్డు స్వీకరించిన అనంతరం డాక్టర్ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా పని చేస్తూ అందించిన సేవ లకు ఈ గుర్తింపు లభించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఈఅవార్డు భవి ష్యత్తులో మరింత నిబద్ధతతో, బాధ్యతాయుతంగా ప్రజారోగ్య సేవల ను విస్తరించేందుకు తనకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని పేర్కొన్నారు.

## సింగరేణి మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి జనవరి 26ఊసింగరేణి మండలంలో గణతంత్ర దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జండాను ఎగరవేశారు.తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అనంతల రమేష్,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎమ్మార్సీలో ఎంఈఓ దుగ్గిరాల జయరాజ్, పోలీస్



స్టేషన్లో ఎస్సై బైరు గోపి,సొసైటీ కార్యాలయంలో కార్యదర్శి బొల్లు హనుమంతరావు, మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్, జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి జాతీయ జెండాను ఎగురవేశారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణ...

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు1998 – 99 (10వ తరగతి) బ్యాచ్ విద్యార్థులు రూ 20 వేల విలువ గల జిరాక్స్ స్కానర్ మిషనరీ ను వితరణ చేశారు. సోమవారం పాఠశాలలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పూర్వ విద్యార్థులు పాల్గొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంగోత్ వెంకటేశ్వరరావు కు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గత సంవత్సరం



పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకున్నప్పుడు పాఠశాలకు జిరాక్స్ మిషన్ అందజేస్తామని తెలిపారని,నేడు అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్నందుకు పూర్వ విద్యార్థుల సంఘానికి ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లాకావత్ లక్ష్మి, ఉప సర్పంచ్ మారగాని అశోక్, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు జంగాల శ్రీనివాసరావు, షేక్ బురాన్, వార్డు సభ్యులు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు....

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,-సన్న వడ్లు పండించిన 39,475 రైతుల ఖాతాలో 113 కోట్ల 57 లక్షలు జమ**

**-26 కోట్ల 31 లక్షల సబ్సిడితో 9 లక్షల 30 వేల గ్యాస్ సిలిండర్ లు సరఫరా**

**-200 కోట్ల 53 లక్షల తో 2,46,855 గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా**

**-162 కోట్ల 54 లక్షలతో మున్నేరు పాలేరు లింక్ కేనాల్ పనులు**

**-విద్యా, వైద్య శాఖల పని తీరు మెరుగయ్యేలా ప్రత్యేక కార్యాచరణ**

**-గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరించి తన సందేశాన్నిచ్చిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):** జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ పాల్గొని, పోలీసు గౌరవం వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సన్న వడ్లు పండించిన 39 వేల 475 మంది రైతుల ఖాతాలలో 113 కోట్ల 57 లక్షల బోనస్ జమ చేశామని, 19 కోట్ల రూపాయల సబ్సిడీ మంజూరు చేసి ప్రస్తుత సంవత్సరం నూతనంగా మరో 8 వేల 636 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట విస్తరించినట్లు కలెక్టర్ తెలిపారు. అర్హులైన నిరుపేద కుటుంబాలకు రేషన్ క్రింద సన్న బియ్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నూతనంగా 55 వేల 494 రేషన్ కార్డులు జారీ చేయడం ద్వారా అదనంగా 2,16,543 మంది పేదలు రేషన్ ద్వారా సన్న బియ్యం పొందుతున్నారని, మహాలక్ష్మీ పథకం క్రింద జిల్లాలోని 2 లక్షల 43 వేల మంది లబ్దిదారులకు 9 లక్షల 30 వేల గ్యాస్ సిలిండర్లను 26 కోట్ల



31 లక్షల సబ్సీడితో 500 రూపాయలకే అందజేశామని, ఆర్టిసి బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడం ద్వారా 255 కోట్ల 97 లక్షల రూపాయలను ఆదా చేసినట్లు తెలిపారు. జిల్లాలో నిరుపేదలకు 16 వేల 523 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి, ఇప్పటి వరకు లబ్దిదారుల ఖాతాలలో 400 కోట్ల 72 లక్షల నిధులు జమ చేశాం. గృహజ్యోతి పథకం క్రింద జిల్లాలో 200 యూనిట్లకు లోబడి విద్యుత్తును వినియోగిస్తున్న 2,46,855 మంది కుటుంబాలకు 200 కోట్ల 53 లక్షల సబ్సిడీ భరించి జీరో బిల్ జారీ చేశామని అన్నారు.సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా పాలేరు లింక్ కాలువ ద్వారా పాలేరు రిజర్వాయర్ దిగువన ఉన్న ఎన్.ఎస్.పి. ఎడమ కాలువ, వైరా, లంకాసాగర్ ప్రాజెక్ట్, చిన్న నీటి వనరులలో సాగునీరు అందించే ప్యాకేజీ 15 పనులు పూర్తి కాగా ప్యాకేజీ 14, 16 పనులు పురోగతిలో ఉన్నాయని, సత్తుపల్లికి సాగునీరు అందించే సత్తుపల్లి ట్రంక్ పనులు (ప్యాకేజీ 9 & 10), కాలువ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. రఘునాథపాలెం మండలంలో 66 కోట్ల 33 లక్షలతో నిర్మించిన మంచుకొండ ఎత్తిపోతల పథకం ప్రారంభించామని, చింతకాని మండలంలో 2500 ఎకరాల ఆయకట్టు సాగునీరు అందించేందుకు కొదుమూరు వందనం సెకండ్ ఫేజ్ లిఫ్ట్ పనులు 35 కోట్ల 75 లక్షలతో చేపట్టినట్లు తెలిపారు.వృథాగా పోతున్న 50 నుంచి 60 టీఎంసీల మున్నేరు జలాలను వినియోగించుకుంటూ లక్షా 38 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, ప్రతి సంవత్సరం 120 కోట్ల విద్యుత్ భారం తగ్గించుకునేందుకు 4500 క్యూసెక్కుల సామర్థ్యంతో కూడిన మున్నేరు పాలేరు లింక్ కెనాల్ ను 162 కోట్ల 54 లక్షలతో చేపట్టామని అన్నారు. నిరుపేదలకు ఆరోగ్య భద్రత కల్పించే రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం క్రింద జిల్లాలో 29 వేల 578 మంది రోగులు 85 కోట్ల 52 లక్షల లబ్ధి పొందారని





అన్నారు. జిల్లాలో 38 ఆరోగ్య ఉప కేంద్రాలు, సత్తుపల్లి లోని 100 పడకల ఆసుపత్రి, కల్లూరు లోని 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తయ్యాయని, త్వరలో ఆ భవనాలను ప్రారంభించనున్నట్లు కలెక్టర్ అన్నారు. మధిరలో నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని ఇటీవలే డిప్యూటి సీఎం చేతుల మీదుగా ప్రారంభించుకున్నామని, వైరా, కూసుమంచి లలో 100 పడకల ఆసుపత్రులను నూతనంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు.ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల పఠన సామర్థ్యాలను పెంచేందుకు జిల్లాలో ప్రత్యేకంగా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని, ఫోనెటిక్స్ ద్వారా పదాలను గుర్తించడం, వ్యాక్యాలను సొంతంగా చదవడం లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి కొనసాగుతోందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్.ఆర్.ఎస్. విధానం ద్వారా విద్యార్థుల సరాసరి హాజరు 85 శాతం, ఉపాధ్యాయుల హాజరు 87 శాతంతో ఖమ్మం జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు. ప్రభుత్వం నూతన భవన నిర్మాణం కోసం కూసుమంచి జూనియర్ కళాశాలకు 5 కోట్ల 50 లక్షలు, సిరిపురం జూనియర్ కళాశాలకు 5 కోట్లు, అదనపు తరగతి గదుల నిర్మాణానికి మధిర జూనియర్ కళాశాలకు 4 కోట్లు, ముదిగొండ జూనియర్ కళాశాలకు కోటి 76 లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద ఎర్రుపాలెం మండలం రాజులపాలెం గ్రామం, కల్లూరు మండలంలోని చిన్న కోరుకోండి గ్రామంలో మహిళా సంఘాల ద్వారా 2 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఉత్పత్తి ప్రణాళికలు చేపట్టామని, జిల్లాలోని బోనకల్ మండలంలోని 22 గ్రామాలలో పూర్తి స్థాయిలో సోలార్ ద్వారా విద్యుత్ సరఫరా చర్యలు చేపట్టామన్నారు.జిల్లాలోని ములుగుమాడు గ్రామం రీ సర్వే జరిపి 848 మంది రైతులకు వ్యక్తిగతంగా భూమి రేఖాంశాలు, అక్షాంశాలతో మ్యాప్స్ తయారుచేసామని, జిల్లా వ్యాప్తంగా 306 మంది లైసెన్స్ సర్వేయర్ లుగా నియమితులయ్యారని తెలిపారు.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద జిల్లాలో ప్రస్తుత సంవత్సరం లక్షా 18 వేల కుటుంబాలకు 79 కోట్ల 19 లక్షలు ఖర్చు చేసి ఉపాధి చేకూర్చడం ద్వారా సాంప్రదాయ నీటి వనరుల పునరుద్దరణ, సిసి రోడ్ల నిర్మాణం, పిల్ల కాలువలు, ఇతర కాలువల పూడిక తీత పనులు పూర్తి చేసామన్నారు. 10 వేల 714 సంఘాలకు 1 వేయి 158 కోట్ల 74 లక్షలు బ్యాంకు లింకేజ్ రుణాలను పంపిణీ చేసామని అన్నారు ? ఇందిరా మహిళా డెయిరీ పైలెట్ ప్రాజెక్టు క్రింద స్వయం సహాయక సంఘ సభ్యులకు 80 శాతం సబ్సిడీతో ఒక్కొక్కరికి 2 పాడి గేదేల చొప్పున పంపిణీ చేయుటకు ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేయడం జరిగిందని అన్నారు. వడ్డీ లేని రుణాల పథకం క్రింద పట్టణ ప్రాంతంలోని 936 మహిళా సంఘాల సభ్యులకు 3 కోట్ల 96 లక్షల వడ్డీ లేని రుణాలు అందించామని అన్నారు.ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా అందించిన శిక్షణ కారణంగా జిల్లాలో ఉన్న 173 మంది నిరుద్యోగ యువతీ, యువకులు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యారని అన్నారు.జిల్లాలో పోడు పట్టాలు పొందిన గిరిజన 11 వేల 786 మంది రైతులకు గల 27 వేల 447 ఎకరాలలో ఇందిర సౌర గిరి జల వికాసం పథకం క్రింద రాబోయే 5 సంవత్సరాల పరిధిలో సౌర పంపు సెట్, డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటు చేయుటకు కార్యాచరణ సిద్దం చేశామని తెలిపారు.కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ పథకాల క్రింద ఆడపిల్లల వివాహాల నిమిత్తం ప్రభుత్వం 2025-26 సంవత్సరంలో ఇప్పటి వరకు 3 వేల 752 మంది లబ్దిదారులకు 37 కోట్ల 59 లక్షల 36 వేల రూపాయలను, జిల్లాలోని 4 వేల 893 కార్మికులకు వివిధ పథకాల క్రింద 22 కోట్ల 26 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించామని అన్నారు. 155 కోట్లతో ఖమ్మం మిర్చి మార్కెట్ యార్డును మోడల్ గా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ









చేపట్టామని, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులను ప్రభుత్వం 19 కోట్ల 90 లక్షలతో నిర్మించినట్లు తెలిపారు. నూతనంగా మత్కెపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటిని ఏర్పాటు చేశామని, నాబార్డ్ సహకారంతో 60 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో 15 కొత్త గోదాములను నిర్మిస్తున్నామని అన్నారు.జిల్లాలోని 2003 మంది మల్టిపర్పస్ వర్కర్లకు ప్రభుత్వంచే ప్రమాద భీమా కల్పించామని అన్నారు. గ్రామ పంచాయతీలకు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించి, నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు పంచాయతీల పరిపాలనపై ప్రత్యేక శిక్షణ అందించామని అన్నారు.ఆర్ అండ్ బీ శాఖ ద్వారా 180 కోట్లతో మున్నేరు నదిపై తీగల వంతెన నిర్మాణ పనులు, 130 కోట్లతో వైద్య కళాశాల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. 140 కోట్లతో 10 రెండు వరుసల రహదారులను, నాలుగు వరుసల రహదారులుగా విస్తరించామని అన్నారు. ప్రభుత్వ ఐటిఐ ఖమ్మంలో 31 కోట్లతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటిసి) నిర్మించామని జిల్లాకు మరొక నాలుగు ఏటీసీ సెంటర్లు మధిర, తిరుమలాయపాలెం, ఏన్కూర్, సత్తుపల్లిలలో ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఖమ్మం వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో 4 కోట్ల అంచనా వ్యయంతో కొత్త సైక్లింగ్ ట్రాక్ లు, బ్యాటరీ వాహనాలు, పార్క్ సదుపాయాలు, ఓపెన్ జిమ్ విస్తరణ, సోలార్ పార్కింగ్ పనులు చేపట్టామని అన్నారు. అమృత్ పథకం క్రింద 229 కోట్లతో ఖమ్మం నగరంలో చేపట్టిన మంచి నీటి సరఫరా పనులు తది దశలో ఉన్నాయని తెలిపారు.టి.యూ.ఎఫ్.ఐ.డి.సి. క్రింద మధిర మున్సిపాల్టీలో 128 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణ పనులు, ఎస్.డి.ఎఫ్. క్రింద 140 కోట్లతో మధిరలో వరద ముంపునకు శాశ్వత పరిష్కారం కోసం రిటైనింగ్ వాల్, అమృత్ పథకం క్రింద 17 కోట్ల 9 లక్షలతో మధిర పట్టణంలో నూతన వాటర్ ట్యాంకర్ల పనులు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా, వెలుగు మట్ల అర్బన్ పార్క్ వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపట్టామని, జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద అటవీ పార్క్, కాటేజీ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నా యని, 29 కోట్లతో ఖమ్మం ఖిలా రోప్ వే, పాలేరు లేక్ పార్క్, నేలకొండపల్లి బౌద్ధ స్తూపాల అభివృద్ధి, మధిర పెద్ద చెరువు, మామునూరు పేట చెరువు వద్ద పర్యాటక వసతుల కల్పనకు పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీసు పరేడ్ గ్రౌండ్ కు విచ్చేసిన స్వాతంత్ర్య సమరయోధులను జిల్లా కలెక్టర్ కలిసి ఘనంగా సన్మానించారు.లిఅలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు:గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పరేడ్ గ్రౌండ్ లో పందిళ్లపల్లి పిఎంశ్రీ జెడ్పీహెచ్ఎస్., హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్, నయాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకొనగా, సంభాని నగర్ జిపిఎస్., కొత్తగూడెంకు చెందిన ఎంపీపిఎస్ విద్యార్థినీ, విద్యార్థులు సంయుక్తంగా జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లాలోనీ ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న ఎవ్రీ చైల్డ్ రీడ్ ఇంగ్లీష్ వన్ హవర్ ఎవ్రీ డే అంటూ ప్రదర్శించిన కళాప్రదర్శన ప్రత్యేకంగా ఆకట్టుకొని ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న ఈసిఆర్ కార్యక్రమం విశిష్టతను తెలియజేసింది. డిఆర్డిఏ, అటవీ శాఖ, ఎన్పిడిసిఎల్ ద్వార చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ రూపొందించిన శకటాలను ప్రదర్శించారు.సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం జిల్లా కలెక్టర్ ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసి ప్రభుత్వ శాఖలు తెలంగాణ పునరుద్ధనీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మునిసిపల్ కార్పొరేషన్ ఇందిరా మహిళా శక్తి ఉత్పత్తులు, జిల్లా విద్యా శాఖ, గిరిజన సంక్షేమం, ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు, గురుకులాలు, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఎన్పిడిసిఎల్, డిఆర్డిఏ., వ్యవసాయ, ఉద్యాన వన శాఖలచే ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్ఓ పద్మశ్రీ, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిసిపి ప్రసాద్ రావు, జెడ్పీ సి ఈ ఓ దీక్షా రైనా, ఫ్రీడం ఫైటర్స్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు, అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
77వ. భారత గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలసి జిల్లా కలెక్టర్ పోలీస్ కవాతు పరిశీలించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధులను సన్మానిం చారు. జిల్లా యంత్రాంగం పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ శాఖల స్టాల్స్ ను సందర్శిం చారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వ పధకాలపై జిల్లా కలెక్టర్ ప్రసంగించారు. విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందజేశారు.




పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అడిషనల్ డీసీపీ లా ఒ ఆర్డర్77వ. భారత గణతంత్ర దినోత్సవంపురస్కారించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో అడిషనల్ డీసీపీ లా ఒ ఆర్డర్ ప్రసాద్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు పోలీస్, హోంగార్డు, మినిస్ట్రీయల్ స్టాఫ్ సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ ... రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఆకాంక్షిస్తూ.. మన ఈ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల వెనక ఎంతో మంది



పోరాటయోదుల త్యాగం దాగి ఉన్నదని గుర్తు చేస్తూ.... మన వంతు భాద్యతగా దేశసేవ కొరకు పాటుపడాలని, సిబ్బంది తమ విధులను భాద్యతాయుతంగా నిర్వహించి పోలీస్ వ్యవస్థకు మంచి పేరు ప్రతిష్ట తీసుకురావడానికి కృషి చేయాలని సిబ్బందికి సూచిస్తూ.. ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలోశ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ చైర్ పర్సన్ శ్రీమతి నిష్ఠాశర్మ, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గారితో కలసి జెండా ఆవిష్కరించారు. ఆనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచారు. సిఏఆర్ హెడ్ క్వార్టర్స్‌సిటీ ఆర్మడ్ రిజర్వు హెడ్ క్వార్టర్స్ లో ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, జాతీయ జెండాను ఆవిష్కరించారు.

# హక్కులతో పాటు, బాధ్యతలను గుర్తించాలి...

### - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### -ట్యాశీక్ బండ్ వద్ద అట్టహాసంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించిన కలెక్టర్






**ఖమ్మం (సూర్య బ్యూరో):**
77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని స్థానిక లకారం ట్యాశీక్ బండ్ వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కలెక్టర్ సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గణతంత్రం అంటే కేవలం హక్కులు మాత్రమే కాదని, బాధ్యతలు కూడా అని అన్నారు. దేశాభివృద్ధిలో మన వంతు పాత్ర పోషించినప్పుడే రాజ్యాంగ ఆశయాలు నెరవేరుతాయన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో రూపొందించబడిన మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగమని తెలిపారు. మన రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, కోట్లాది భారతీయుల స్వేచ్ఛ, సమానత్వం న్యాయానికి సజీవ సాక్ష్యమని అన్నారు. కుల, మత, వర్గ విభేదాలు లేకుండా ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించిన గొప్ప




పత్రం మన రాజ్యాం గమని కలెక్టర్ అన్నా రు. గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్, శ్రీ చైతన్య విస్ట, న్యూ విజన్ హైస్కూల్,



టిజిడ బ్యూఆర్ఎస్, టేకుల పల్లి, కెజిబివి అర్బన్, హార్వెస్ట్ స్ప్రింగ్ లీఫ్, తెలంగాణ విద్యారణ్య స్కూల్ ల దేశభక్తి స్ఫూరించే గేయాలు, క్లాసికల్, మాస్, జానపద గేయాలకు నృత్యాలు వీక్షకులను ఎంతో అలరించాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా విద్యాధికారిని చైతన్య జైని, విద్యుత్ ఎస్ఇ శ్రీనివాస చారి, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, అధికారులు, పెద్ద సంఖ్యలో వీక్షకులు పాల్గొన్నారు.

# దేశ రాజ్యాంగాన్ని మనందరం గౌరవించాలి

### -జాతీయ జెండాను ఆవిష్కరించిన బిఆర్ఎస్ నేత కోటగిరి సుధాకర్ బాబు.



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారతదేశ రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించి రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాలని కోటగిరి సుధాకర్ బాబు అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండల బిఆర్ఎస్ నాయకులు కోటగిరి సుధాకర్ బాబు సోమవారం పెనుబల్లి అంబేద్కర్ నగర్, రాథోని చెరువు వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ సెల్యూట్ చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రపంచ దేశాల రాజ్యాంగాల్లోకెల్లా భారతదేశ రాజ్యాంగం ఉన్నతమైనదని అన్నారు. భారతదేశ పౌరుడికి పూర్తి స్వేచ్ఛ హక్కులు రాజ్యాంగం కల్పించిందని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం, రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం కృషి చేయాలని అన్నారు. భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు, భారత ఔన్నత్యం ప్రపంచ దేశాలకు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి గ్రామ సర్పంచ్, భుఖ్య పాప, గ్రామ పెద్దలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కోటగిరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశం ప్రపంచ దేశాలకు ఆదర్శం

### -ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యాలయాలలో కార్యదర్శులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే పోలీస్ స్టేషన్ లో సీఐ ముత్తి లింగయ్య, విద్యుత్ శాఖ, ప్రభుత్వ ఆసుపత్రి ప్రభుత్వ కార్యాలయంలో డాక్టర్ కిరణ్, ప్రభుత్వ, ప్రవేటి పాఠశాలలలో మూడు రంగుల జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. మండల కేంద్రంలోని మండల కార్యాలయాలలో పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అన్నపూర్ణ, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ వీరభద్ర నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ వీరభద్ర నాయక్ మాట్లాడుతూ... ప్రపంచంలోకెల్లా అతిపెద్ద, గొప్ప రాజ్యాంగం భారత రాజ్యాంగం అని అన్నారు. భారతదేశ రాజ్యాంగం చాలా గొప్పదని దానిని గౌరవించాలని అన్నారు. ప్రతి ఒక్క భారతదేశ పౌరుడు రాజ్యాంగాన్ని అనుసరించాలని రాజ్యాంగ స్ఫూర్తితో భారత్ దేశంలోని ప్రతి పౌరుడు ముందుకు సాగాలని కోరారు. దేశ సంస్కృతి, సంప్రదాయం, విలువలతో కూడిన జీవన విధానం ప్రపంచ దేశాలకు ఆదర్శమని అన్నారు. భారతదేశ సంప్రదాయమంటే ప్రపంచ దేశాలు గౌరవిస్తాయని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశం భారతదేశం అని అన్నారు. ప్రపంచ దేశాలకు భారతదేశ పెద్దన్నగా వ్యవహరిస్తుందని దానికి కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం అని రాజ్యాంగాన్ని పరిరక్షించుకుంటూ రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. భారత రాజ్యాంగం, రాజ్యాంగ విలువలను భావితరాలకు తెలిసేలా నేటి తరం కృషి చేయాలని తాసిల్దార్ వీరభద్ర నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, ఆయా శాఖల కార్యాల సిబ్బందిలు తదితరులు పాల్గొన్నారు.

# అసలీ ఎవరు... నకిలీ ఎవరు...?

## - అధికారికంగా వాహనాలపై ప్రెస్ పదాన్ని వాడితే కఠిన చర్యలు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

అసలీ విలేఖరి... నకిలీ విలేఖరి ఎవరు అనేది ప్రస్తుతం ప్రజల్లో చర్చ మొదలైంది. విలేకరుల మంటూ ఎక్స్ వై జెడ్ పేర్ల ఐడీలతో నకిలీ విలేఖరులు హల్ చల్ చేస్తున్నారని మండల ప్రజల్లో విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటు సామాన్య ప్రజలే కాకుండా అధికారులకు కూడా ఈ పరిస్థితి తలనొప్పిగా తయారైంది. కొందరు నకిలీలు విలేకరులమని పరిచయమై బెదిరింపులు, దందాలకు తెర తీసి డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమ వాహనాలకు అనధికారికంగా ప్రెస్ స్టిక్కర్లు తగిలించుకుని తిరుగుతూ విలేకరులగా చెప్పుకుంటూ చలామని అవుతూ కొందరు వ్యక్తులు దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. దానికి చెక్ పెడుతూ ప్రభుత్వం జీవోని జారీ చేసింది. సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా గుర్తింపు పొందిన మీడియా ప్రతినిధులు మాత్రమే వాహనాలపై ప్రెస్ అనే పదాన్ని వినియోగించుకోవచ్చు అని ప్రభుత్వం స్పష్టం చేసింది. అనుమతి లేకుండా అనాధారికంగా ప్రెస్ పదాన్ని వాడితే చట్టపరిన చర్యలు తీసుకుం టామని హెచ్చరికలు జారీ చేసింది. జర్నలిస్టుల ముసు గులో జరుగుతున్న దుర్వినియోగాన్ని అరికట్టాలని జిల్లా పౌర సంబంధాల అధికారులకు ప్రభుత్వం ఆదేశించింది. ఈ క్రమంలో కొందరు వ్యక్తులు నకిలీలు విలేకర్ల అవతారం ఎత్తి విలేకరులమంటూ..

బెదిరింపులతో వసూళ్లకు పాల్పడుతున్నారని అట్టి వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. జర్నలిజం పేరుతో నిజమైన జర్నలిస్టులకి, వార్త విలేకరులకు చెడ్డ పేరు తెచ్చే నకిలీ విలేకరులను నిరోధించాలని వారు కోరుతున్నారు. గుర్తింపు లేని ఐడి కార్డులు సృష్టించుకుని కేవలం వసూళ్లకు మాత్రమే పాల్పడుతూ జర్నలిజానికి మాయని మచ్చగా తయారవుతున్న నకిలీ విలేకరులకు అడ్డుకట్ట వేసి వార్తా సంగ్రహాలను గుర్తించి నకిలీల ఆట కట్టించాలని పలువురు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆడపిల్ల పుడితే అణా పైసా తీసుకోకుండా కాన్పు..

## -పేదల పాలిట దేవాలయం గా మారిన మధిర వందన హాస్పిటల్

## - ఉచిత కాన్పు సేవలను ప్రారంభించిన మధిర జూనియర్ సివిల్ జడ్జి వేముల దీప్తి

## - వందన హాస్పిటల్ అధినేత డా. కనక పుడి అనిల్ కుమార్







మధిర, సూర్య మేజర్ న్యూస్:

నిరుపేదలకు ఆసుపత్రి అంటేనే గుండెల్లో గుబులు మొదలవుతుంది. వైద్య ఖర్చుల కోసం ఎక్కడ అప్పు చేయాలో, ఉన్న ఆస్తులను అమ్ముకుని ప్రాణాలు నిలబెట్టుకోవాలో అని భయపడుతూ ఉంటారు. అలాంటి పరిస్థితుల్లోనే మధిర లో వందన ఓ ప్రైవేట్ ఆస్పత్రి దేవాలయం గా నిలిచింది.సోమవారం మధిర పట్టణంలో వందన హాస్పిటల్ నందు ఆడపిల్ల పుడితే ఉచిత కాన్పు సేవలను మధిర జూనియర్ సివిల్ జడ్జి వేముల దీప్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యం ఖరీదు అయిన ఈ రోజుల్లో కాన్పులో ఆడ బిడ్డ పుడితే ఉచిత వైద్య సేవలు అందించడం గొప్ప అభినందనీయమన్నారు.ఇది చక్కని కానుక, ఆడ శిశువుల జననరేటు పెంపొందిచడానికి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న వందన హాస్పిటల్ యాజమాన్యంను అభినందిస్తున్నట్లు ఆమె తెలిపారు.ఆడపిల్ల వద్దు అనుకోకుండా మగవారికి దీటు ఆడపిల్లలను చదవించి వృద్ధిలోనికి తీసుకురావాలని ఆమె పేర్కొన్నారు. ఆడ శిశువుకు జన్మనిచ్చిన చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన సుధా దంపతులకు కాన్పు ఫీజు మాఫీ పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వందన హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఇక్కడ ఏంజెల్స్ పుడితే డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదు. ఒక్క రూపాయి కూడా తీసుకోమని తెలిపారు.సృష్టికి మూల అమ్మ అటువంటి అమ్మ మరో అమ్మకు జన్మనిస్తే మా వంతుగా ఉచితంగా వైద్య సేవలు అందించాలని ఈ కార్యక్రమం చేపట్టామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ భార్గవి, ఆర్థోపెడిక్ సర్జన్ సోమశేఖర్, జనరల్ సర్జన్ సంపత్ కుమార్, క్రిటికల్‌కేర్ అనస్తిషియాలజిస్ట్ అశోక్ కుమార్ హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ హక్కులను పరిరక్షించాలి



సూర్య ప్రతినిధి ఖమ్మం

స్థానిక మమతా హాస్పటల్ రోడ్డులోని శ్రీ చైతన్య ఒలంపియాడ్ స్కూల్ నందు గణతంత్ర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా తెలంగాణ శ్రీచైతన్య పాఠశాలల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య విచ్చేసి, ప్రతి ఒక్కరూ రాజ్యాంగ హక్కులను పరిరక్షించాలని, వాటిని ప్రతి ఒక్కరికి మీ బాధ్యతగా తెలియజేయాలని విద్యార్థులకు తెలియజేశారు. రాజ్యాంగ నిర్మాణం కోసం కృషి చేసిన ప్రతి ఒక్క దేశ నాయకులను స్మరణ చేసుకొని వారికి ఘనంగా నివాళులు అర్పించాలని తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ టీ. ఎల్. యన్. శర్మ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగంగా అవతరించిన భారతదేశ లౌకిక విధానాన్ని, సార్వభౌమాధికారాన్ని, హక్కులను కాపాడుతూ, దేశ ఔన్నిత్యాన్ని భావితరాలకు తెలియచేయాలని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నాగప్రవీణ ఏడుకొండలు, వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి, డీన్స్ కే. వి. ఆర్, హరినాద్ రెడ్డి, ఏం.ఎస్.యన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారితల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# గంగాదేవిపాడులో రిపబ్లిక్ డే వేడుకలు





పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గంగదేవిపాడు గ్రామ పంచాయతీ కార్యాల యంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఘనంగా నిర్వహిం చారు. పంచాయతీ కార్యదర్శి రమ్యకృష్ణ సర్పంచ్ రాధాకృష్ణతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో ఉపసర్పంచ్ బానోత్ నాగులు, వార్డ్ మెంబెర్స్ గ్రామ పెద్దలు సీనియర్ నాయకులు కనగాల సాంబశివరావు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, కాకా వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ సురేష్, బానోత్ జగన్, వెంకటేశ్వరరావు గ్రామ పెద్దలు, అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, అధ్యా పక బృందం, విద్యార్థినీ విద్యార్థులు గణతంత్ర దినోత్సవ జాతీయ పతాక ఆవిష్కరణ వేడుకల్లో పాల్గొని జాతీయగీతాన్ని ఆలపించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు.

# పల్లెల్లో జాతీయ జెండా రెపరెపలు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....

పెనుబల్లి మండలంలో 33 పంచాయితీ కార్యాల యాల లో నూతనంగా ఏర్పాటైన పాలకవర్గం మొదటి జెండా వందనంగా 33 పంచాయితీ కార్యాలయాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యాలయా లలో కార్యదర్శులు నువ్వు వన్నెల పతకాన్ని రెపరెపలాడించారు. నూతన సర్పంచులు గంగాదేవి పాడు మాలోతు రాధాకృష్ణ, కారాయి గూడెం వంకాయలపాటి వెంకటేశ్వరావు, పెనుబల్లి భూక్య పాప, లంకపల్లి మాచినేని రాజా చంద్రశేఖర్, వెంకటేశ్వరావు, మండల పాడు గాయం రమేష్, విఎం బంజర్ భూక్య ప్రసాద్, రామచంద్రపురం షేక్ రిజ్వానా, బయ్యనగూడెం దొంతు సత్యావతి అడవి మల్లెల మందడపు లీలావతి, పాత కుప్పెనగుంట్ల కొప్పుల రమాదేవి, కరాలపాడు కన్నె కంటి తేజశ్రీ, తెలగారం కొప్పుల రామరాజు, తుమ్మలపల్లి అంబోజు బుడ్డి య్య, వార్డు మెంబర్లు గణతంత్ర దినోత్సవ జాతీయ జెండా ఆవిష్కం ణలో పాల్గొని జండా వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. పల్లె ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# సకినాలకు ఉత్తమ సేవా అవార్డు



సూర్య ప్రతినిధి ఖమ్మం

ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో చింతకాని మండల పరిధిలో వర్క్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న సకినాల వెంకటేశ్వర్లు కు గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ సేవా అవార్డు ప్రకటించారు. ఈ మేరకు సోమవారం ఖమ్మం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జరిగిన గణతంత్ర వేడుకల్లో సకినాల వెంకటేశ్వర్లు కు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఉత్తమ సేవా అవార్డును ప్రధానం చేశారు. ఎంతో నిబద్ధతతో నీతి నిజాయితీతో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న తనకు ఈ అవార్డు లభించడం పట్ల వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డుతో తాను పొంగిపోనని మరింత బాధ్యతాయుతంగా పనిచేస్తానని ఆయన అన్నారు.

# 46వ డివిజన్ లో వాడవాడనా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

స్థానిక 46వ డివిజన్ జూబ్లీ పుర సారధి నగర్ ల లో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు వాడవాడన పండుగలా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ పలుచోట్ల జాతీయ పతాకావిష్కరణ చేశారు. కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజుగా గణతంత్ర దినోత్స వం జరుపుకుంటున్నామని, మహనీయుల స్ఫూర్తితో ప్రజాస్వామ్య విలువలు కాపాడుతూ ప్రజలకు సుపరిపాలన అందుతుందని తెలిపారు. అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి దిక్సూచి వంటి వాడని కొనియాడారు. భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి పౌర హక్కులు కల్పించిందని అందరూ స్వేచ్ఛ సమానత్వంతో తమ జీవితం కొనసాగించేందుకు దోహదం చేస్తుందని తెలిపారు. భారత రాజ్యాంగం ఇచ్చిన అవకాశం వల్లనే రిజర్వేషన్ల ద్వారా మాలాంటి ఎంతోమందికి రాజకీయ అవకాశాలు వచ్చాయని తద్వారా తమ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు అవకాశం దొరికిందని ప్రజలందరీ సహకారంతో రానున్న రోజుల్లో గౌరవ మంత్రివర్యులు తుమ్మల





నాగేశ్వరరావు గారి ఆశీస్సులతో డివిజన్ ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని, పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని తెలిపారు. అదేవిధంగా స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు నిర్వహించిన గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వర్శ సామాజిక వేదిక వారి సహకారంతో ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ గారు బహుమతి ప్రధానోత్సవం చేశారు. శాలివాహన సంఘం ఆధ్వర్యంలో మరియు గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు షేక్ రజ్జ్, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, నాయకులు తొగరు భాస్కర్, దయ్యాల నాగేశ్వరరావు, బాల్దే నాగేశ్వరరావు, ఎమ్మే రామకృష్ణ, కాటం కొమరయ్య, కాటం యాదయ్య, జెట్ల కృష్ణయ్య, అచ్చిని వెంకటేశ్వర్లు, వేముల సత్యనారాయణ, కన్నం రమేష్, చల్లా సైదులు, సోమన





బోయిన కుమార్, గొట్టిపర్తి నాగేశ్వరరావు, గోధుమల శ్రీనివాస్, గోనెల రవిశంకర్, తుపాకుల మధు, మరాటి బీరేష్, షేక్ హిమాం, నజీర్, కొత్తపల్లి రామకృష్ణ, మన్నే హరికృష్ణ, ఘర్షకోటి నారాయణ, మాలిగా గౌరీ శంకర్, చీర వెంకటయ్య, మల్యాల లక్ష్మణ్, వీస మస్తాన్, హనుమాన్ సింగ్, మరాటీ రమేష్, మరాటీ శ్రీనివాస్, రుద్ర సదానందం, మోటె జగదీష్, బైరోజు సంతోష్, ఊట్కూరి ఆంజనేయులు, శ్యాంసుందర్ ,అర్వపల్లి బాబురావు , బాబా తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాలకు భారత రాజ్యాంగం మార్గదర్శకం

**-టీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి**

**-ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**




ఖమ్మం ప్రెస్ క్లబ్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ఫలితంగా స్వేచ్ఛ జీవులుగా ఉంటున్నామని, ఆనాటి త్యాగధనుల ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు పునరాంకితులు కావాలని, వారు చూపిన మార్గాన్ని భవిష్యత్ తరాలకు అందించాలని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టీజేఎఫ్ నిరంతరం పోరాడుతుందని, జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా టీజేఎఫ్ అండగా నిలుస్తుందన్నారు. విలువలు కలిగిన జర్నలిజం భవిష్యత్ తరాలకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్,





యలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్య క్షులు పొన్నెబోయిన పానకాలరావు, రేపాక యాదగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.వి. రెడ్డి, సహాయ కార్యదర్శులు మూల జీవన్ రెడ్డి, ఉల్లోజు రమేష్, పులి శ్రీను, ప్రచార కార్యదర్శి నల్లమోతు శ్రీనివాస్, కూరపాటి నరేష్, కమిటీ కార్యవర్గ సభ్యులు ఈసంపల్లి వెంకటేశ్వర్లు, బి. అప్పారావు, మోదుగు శ్రీధర్, గోవిందు, విశ్వసేన రవీందర్, రోషి రెడ్డి, మీడియా ఇన్చార్జ్ తిరుపతిరావు, జిల్లా నాయకులు సంతోష్ ,మోహన్,జోసఫ్, బోనగిరి యాదగిరి, వెంకట్ ,పెంటి వెంకటే శ్వర్లు, నాయుడు, శేఖర్, రామకృష్ణ, రాము, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# అనధికార ప్రెస్ పదాన్ని తొలగించాలి

**- పెనుబల్లి ప్రెస్ క్లబ్ సభ్యుల వినతి**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్......**



వాహనాలపై ప్రెస్ స్టిక్కర్లు తగిలించుకుని విలేకరులుగా చలామని అవుతున్న నకిలీలను అరికట్టాలని పెనుబల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తిలింగయ్య కు వినతి పత్రం అందించారు. పెనుబల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నల్లమల ప్రతాప్ ఆధ్వర్యంలో సోమవారం వీఎం బంజర పోలీస్ స్టేషన్ లోని సీఐ కార్యాలయంలో సీఐ ముత్తిలింగయ్య తో భేటీ అయ్యారు. పౌర సంబంధాల శాఖ ద్వారా గుర్తింపు పొందిన మీడియా ప్రతినిధులు అక్రిడిటెడ్ కలిగిన జర్నలిస్టులు మాత్రమే తమ వాహనాలకు ప్రెస్ అనే పదాన్ని వినియోగించుకోవచ్చని ప్రభుత్వం జారీ చేసిన జీవోని అమలుపరచాలని ప్రభుత్వం విడుదల చేసిన జీవో పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ జీవో ని అమలుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని పెనుబల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నల్లమల ప్రతాప్, వేముల రవికుమార్, రామిశెట్టి రమేష్, పులిచెర్ల నాగప్రసాద్, బొర్రా కోటేశ్వరావు, పాదిలి భాస్కర్, గోపిశెట్టి నరసింహారావు, షేక్ మేరా, ఎస్కే బాజీ, కొలికి పోగు కృష్ణ, వంగా షణ్ముఖ, చెన్ను కృష్ణ, జోనెబోయిన శ్రీను, తెల్ల గొర్ల జనార్దన్, సలీం, మందడపు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.బీ.ఐ.టీలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్:**

భారత రాజ్యాంగం మనకు హక్కులతో పాటు బాధ్యతను గుర్తు చేస్తాయని ఎస్.బీ.ఐ.టీ కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. సోమవారం స్థానిక కళాశాల ఆవరణలో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడతూ 1947 లో స్వాతంత్ర్యం సాధించినప్పటికి మన పరిపాలన మనం చేసుకునేందుకు 1950వ సంవత్సరంలో రాజ్యాంగాన్ని నిర్మించుకొని అవలంభించుకున్నామని గుర్తుచేసారు. రాజ్యాంగం ద్వారా మన ప్రభుత్వాలను మనం ఎన్నుకునేలా ప్రజలకు అధికారం కలిగించామని తద్వారా సామాన్య ప్రజలకు సైతం విలవైన వోటు హక్కును అందించామని తెలిపారు. "ప్రజల చేత, ప్రజల తో, ప్రజల కొరకు" అనే సిధాంతం తో ఏర్పడిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు సైతం ఆదర్శమని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ డా.ఎజీ.ధాత్రి తెలిపారు. ప్రపంచంలో బలమైన ప్రజాస్వామ్య దేశంగా ఎదగాడంలో, సుమారు 147 కోట్ల





జనాభాను పరిపాలించడంలో రాజ్యాంగం తన పట్టు నిలుపుకోగలిగిందని కళాశాల వైస్ చైర్మన్ కే.శ్రీ చైతన్య తెలిపారు. విద్యార్థులు దేశ భవిష్యతు అని, వీరుల త్యాగాలను గుర్తు చేసుకుని దేశ పురోగతికి తోడ్పడాలని నిర్దేశించారు. రిపబ్లిక్ అంటే "ప్రజల వ్యవహారం" అని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ జి. రాజ్ కుమార్ గుర్తు చేసారు. భారత దేశం సార్వభౌమ ప్రజాస్వామ్య ఘనతంత్ర రాజ్యంగా నిలవడంతో ప్రజలదే అధికారమని, ప్రజలే తమ నాయకులను ఎన్నుకుంటారని మరియు దేశాధిపతి వారసత్వం కాకండ ఎన్నుకోబడతారని అర్థం వస్తుందని వివరించారు. ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థలకు, అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు గుండాల ప్రవీణ్, డా.ఎ.వి.వి. శివ ప్రసాద్, గంధం శ్రీనివాస్, నాగరాజు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- శ్రీ చైతన్య స్కూల్, మామిళ్లగూడెం**

**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**







శ్రీ చైతన్య స్కూల్ మామిళ్లగూడెం బ్రాంచ్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, ప్రిన్సిపల్ నీరజ, డీన్ ఉమా, ప్రైమరీ ఇన్‌చార్జ్ రేణుక, ప్రీ-ప్రైమరీ ఇన్?చార్జ్ గీత, మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 27 జనవరి 2026

# కన్నుల పండుగ గణతంత్ర దినోత్సవ వేడుకలు













**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివేణి పాఠశాలలో నిర్వహించిన వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కార్డియాలజీ విభాగంలో విశేష సేవలందిస్తున్న డాక్టర్ పి.హర్షతేజ, మరియూ, విశిష్ట అతిథిగా ఇండియన్ ఆర్మీలో, జమ్మూ కాశ్మీర్ రెజిమెంట్లో నాయక్ గా 17 సంవత్సరాలు సేవలందించిన శ్రీ జి వెంకటరామిరెడ్డి గారు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ముఖ్యఅతిథి, విశిష్ట అతిధుల చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ జరిగింది. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.ముఖ్య అతిథి హర్ష తేజ గారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు విద్యార్థిని విద్యార్థులు తమ తమ రంగాలలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. విశిష్ట అతిథి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల వేదిక మీదుగా విద్యార్థిని విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని అలాగే దేశ రక్షణలో పాలు పంచుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గణతంత్ర దినోత్సవ సందర్భంగా మాట్లాడుతూ త్రివేణి విద్యాసంస్థలు విద్యార్థుల దేశభక్తి ని పెంపొందిస్తూ,వారి ఎదుగుదలకు ఎల్లప్పుడూ కంకణ ధారణ చేసి వారి అభివృద్ధి కోసం కృషి చేస్తాయని వివరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 76 సంవత్సరాల గణతంత్ర భారతదేశం ఎన్నో మైలురాళ్లను చేరుకొని అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అలాగే భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా, ఆర్థిక సామాజిక రక్షణ వ్యవస్థలుగా రూపొందాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు విద్యార్థులు గానం చేసిన పాటలు అందర్నీ ఆకట్టుకున్నాయి. పాఠశాలలోని చీజజ విద్యార్థులు నిర్వహించిన పిరమిడ్ షో విద్యార్థుల టీం వర్క్ క్రమశిక్షణ లను ప్రతిబింబించే విధంగా ఉన్నాయి.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా , క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**బోనకల్, సూర్య మేజర్ న్యూస్):**
మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మద్దెల రమాదేవి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రురావత్ రమాదేవి పోలీస్ స్టేషన్ లో ఎస్సై పొదిలి వెంకన్న జాతీయ పతాకాలను ఎగురవేశారు. మండల వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ శాఖ అధికారి పసునూరి వినయ్ కుమార్, ఐకెపి కార్యాలయంలో ఏపీఎం కొట్టే వెంకటేశ్వర్లు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారిని వేముల స్రవంతి నీటిపారుదల శాఖ కార్యాలయంలో డిఈ తమ్మారపు వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏ డి ఈ వైవి ఆనందరావు, మండల పశు వైద్య శాలలో మండల వైద్యాధికారి ఎర్రగుంట్ల అన్వేష్ జాతీయ పతాకాలను ఎగురవేశారు.బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ లింగమనేని నళిని శ్రీ, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రత్యేక అధికారిని ఇస్లావత్ సక్కుబాయి, బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ పాసంగులపాటి వెంకట పద్మావతి, బాలుర గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ లింగం జ్యోతిర్మయి, బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయము నందు సర్పంచ్ బానోత్ జ్యోతి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. బోనకల్ -- చొప్పకట్లపాలెం ఆటో స్టాండ్, బోనకల్ -- ఖమ్మం ఆటో స్టాండ్, బోనకల్ -- జగ్గయ్యపేట ఆటో స్టాండ్, బోనకల్ -- వైరా ఆటో స్టాండ్ లతో పాటు స్థానిక షైన్ హై స్కూల్ నందు ఎస్సై పొదిలి వెంకన్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్ లు జాతీయ పతాకాలను ఎగురవేశారు.మండల పరిషత్ తహసిల్దార్ కార్యాలయాల్లో జరిగిన కార్యక్రమాలలో నాయబ్ తహసిల్దార్ అజ్మీర లక్ష్మణ్, మండల పరిషత్ కార్యాలయా సూపరిండెంటెంట్ మిట్టపల్లి రవికుమార్, గిర్దావర్లు మైథిలి, షేక్ వహిద సుల్తానా, హౌసింగ్ ఏఈ వేశాల గోపీనాథ్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, గాంధీ పదం మధిర డివిజన్ కన్వీనర్ పాసాంగులపాటి కోటేశ్వరరావు, కాంగ్రెస్ బోనకల్ గ్రామ అధ్యక్షుడు తోటపల్లి స్వామి, వివిధ గ్రామాల గ్రామ పరిపాలన అధికారులు, రేషన్ డీలర్లు, మండల పరిషత్ తహసిల్దార్ కార్యాలయాల ఉద్యోగులు, పోలీస్ స్టేషన్ లో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు అవార్డు అందుకున్న ఏడిఈ కోక్య నాయక్




**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**
గణతంత్రం దినోత్సవం సందర్భంగా కూసుమంచి సబ్ డివిజన్ విద్యుత్ శాఖ ఏడిఈ భర్మావత్ కోక్యా నాయక్ సోమవారం ఉత్తమ సేవల అవార్డు అందుకున్నారు.వరంగల్ లోని విద్యుత్ శాఖ కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ వేడుకల్లో తెలంగాణ స్టేట్ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఛైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. కూసుమంచి విద్యుత్ శాఖ ఉద్యోగులు ఆయనకు అభినందనలు తెలిపారు. మండలంలో ఆయన్ను పలువురు అభినందించారు.

# 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన

## జిల్లా ఎస్సీ ఎస్ టి కన్వీనర్ సంగమేశ్వరరావు




**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్:**
ఖమ్మం జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కన్వీన ర్ ములకలపల్లి సంగమేశ్వర రావు అధ్యక్షతన సోమవారం ఉదయం 10 గంటలకు పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక వద్ద 77వ గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించడమైనది తదనంతరం రాజ్యాంగ రథయాత్ర పూలే అంబేద్కర్ వేదిక కానాపురం సెంటర్ నుండి 10 గంటల 30 నిమిషాలకు ప్రారంభమై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ప్రదర్శన జరిగినది ఈ కార్యక్రమానికి బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ తెలంగాణ రాష్ట్ర ఫౌండర్ మరియు చైర్మన్ డాక్టర్ విశారదన్ మహారాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు వారు మాట్లాడుతూ భారతదేశ స్వతంత్రాన్ని బ్రిటిష్ వారి నుండి సాధించి భారత భూమికి విముక్తి కల్పించినాము కానీ తెలంగాణ రాష్ట్రంలో భారతదేశంలో అగ్రవర్ణాధిపత్యంలో 90% మెజారిటీ ప్రజలకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతుంది అంటే రాజ్యాంగాన్ని అమలు చేయడంలో పాలకులు పక్షపాత వైఖరి అవలంబిస్తున్నారని ఇది నిజమైన గణతంత్రము కాదని బి సి ఎస్ సి ఎస్ టి 100 కోట్ల మంది పైన ఉన్న ప్రజల కోసం మరో స్వతంత్ర ఉద్యమం జరగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కొడగంటి రాంబాబు రాష్ట్ర కమిటీ మెంబర్ లింగన బోయిన లక్ష్మణ్ ముదిరాజ్ జిల్లా కో-కన్వీనర్లు ఎలమందల జగదీష్ జక్కుల రాజేష్ కటకం వెంకటలక్ష్మి దావ ముత్యాలరావు గౌడ్ కొర్లపాటి రాఘవులు ఆకారపు కోటేశ్వరరావు నాశ బోయిన నరేష్ ముదిరాజ్ బండి నాగేశ్వరరావు గౌడ్ రావుల హనుమంతరావు ముదిరాజ్ అనికె నాగేశ్వరావు యాదవ్ నర్ల శేషయ్య ముదిరాజ్ రామారావు గౌడ్ పి ఆర్ దేవి బత్తుల వీరబాబు స్వర్ణ కుమార్ సోమరాజు కర్నే రామారావు ఆంతోని సురేష్ ఇనుప అనిల్ కుమార్ మేడి బసవయ్య గర్జను సలహా మండలి సభ్యులు సూర్యం సంపత్ కుమార్ వీరనారి మహిళలు కొలుపుల కళాకారులు ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



# సోంపల్లిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్) మండల పరిధిలోని సోంపల్లి గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తాటి లక్ష్మి, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గోవింద్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, నెహ్రూ, ఎందరో మహానుభావులు శాంతియుతంగా పోరాటాలు చేయడంతోనే బ్రిటిష్ వారు మన దేశాన్ని వదిలిపెట్టి పోయారని గుర్తు చేశారు. ప్రపంచ మేధావి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే నేడు అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. దేశం ఆర్థిక అభివృద్ధి సాధించాలంటే విద్యాభివృద్ధి తోనే సాధ్యమవుతుందని తెలిపారు. గతంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా పనిచేసిన వృద్ధాప్యంతో చనిపోయిన పండగ నరసయ్య కుమారులు పాఠశాల అభివృద్ధి కొరకు ప్రతి సంవత్సరం 3000 రూపాయలు అందించేందుకు ముందుకు రావడంతో వారి కుటుంబ సభ్యులు పండగ రాములు, పండగ వెంకటేశ్వర్లు, పండగ సీతయ్య, పండగ లక్ష్మయ్య, పండగ పుల్లయ్య ,పండగ రాజీవ్, పండగ అంజయ్య, అభినందించారు. బుడ్డగూడెం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన వర్షా సురేష్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు పాఠశాల పిల్లలకు గ్లాసులను పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన పిల్లలకు బహుమతులు ప్రధాన ఉత్సవం జరిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు శారద,ఉప సర్పంచ్ పండుగ సౌజన్య, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, వార్డ్ నెంబర్ కనుక మోహన్ రావు మాజీ సొసైటీ డైరెక్టర్ తోకల అనిత, గ్రామస్తులు బాగి వెంకట్రావు, బర్ల వెంకటేశ్వర్లు, బర్ల అనుసూర్య , పండగ సుశీల ,నస్కూరి క్రాంతి కుమార్, జాజి వెంకట రమణయ్య, పండగ వెంకటేశ్వర్లు(చెన్నం) పండగ రాములు, గ్రామపంచాయతీ సిబ్బంది పెంకే దారుగా, బింగి తిరుపతిరావు, పండగ భాస్కర్, అంగన్వాడి టీచర్ గోపోజి దేవమణి, ఆశ వర్కర్లు పండగ చిట్టెమ్మ, గండూరి తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ భవన్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవం

## –జాతీయ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే పాయం



మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)–మణుగూరు ఇందిరమ్మ భవనం వద్ద సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పతాకావిష్కరణ అనంతరం ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి హక్కులతో పాటు బాధ్యతలను కూడా నిర్దేశించిందని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు,రాజ్యాంగ నిర్మాతల దూరదృష్టి వల్లే నేడు భారతదేశం ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలిచిందని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ సామాజిక సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయంతో కూడిన అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, తోగ్గుడెం సర్పంచ్ మడకం కృష్ణ,గుట్ట మల్లారం సర్పంచ్ కారం పూజిత, కట్టు మల్లారం సర్పంచ్ జిగిడి ప్రసాద్,సమితి సింగారం మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, కూనవరం ఉప సర్పంచ్ కోటుం మనోజ్ కుమార్, మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా, ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాస్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, పాల్గొన్నారు. వార్డు సభ్యులు కొలపిన్ని మానస, కృష్ణవేణి , శ్వేతన్, మాదాడి రాజేష్, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు , గుండగాని నాగేశ్వరావు, పాతూరి వెంకన్న,14 టైర్ యూనియన్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, దొబ్బల వెంకటప్పయ్య, 12 టైర్ యూనియన్ సెక్రటరీలు సురేందర్ , కాటబోయిన నాగేశ్వరావు, బొగ్గు ముఠా అధ్యక్షులు నీరుడు రాంబాబు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, పోలమూరి రాజు, పగిడేరు మాజీ సర్పంచ్ తాటి బిక్షం, కురం రవి, బానోత్ లక్ష్మణ్ , జీవి , భోగినేని వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 100 మీటర్ల జాతీయ మతాకంతో భారీ ర్యాలీ తీసిన ఎయిమ్స్ పాఠశాల



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– పాల్వంచలోని ఆదర్శ ఇంటిగ్రేట్ మోడల్ స్కూల్ విద్యార్థులు 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 100 మీటర్ల భారీ జాతీయ పతకంతో పాల్వంచలోని వీధుల్లో వివిధ రకాల దేశ నాయకుల చిత్రపటాలతో వారు చేసినటువంటి ర్యాలీ పాల్వంచ వీధుల్లో ఎంతో ఆకర్షణగా నిలిచింది. అనంతరం గణతంత్ర దినోత్సవ గొప్పతనం గురించి పాఠశాల ప్రిన్సిపాల్ రెంటాల నాగభూషణం విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇటువంటి ర్యాలీలు నిర్వహించడం ద్వారా పిల్లలకు దేశభక్తి పెంపొంజుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ రెంటాల టాల నాగభూషణం తెలియజేశారు.

# రాజ్యాంగానికి అనుగుణంగా నడుచుకోవాలి

## – జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) –ఇల్లందు కోర్టు ఆవరణంలో 77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు, పోలీసు సిబ్బంది మరియు సిబ్బందికి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఆకాంక్షిస్తూ స్వేచ్ఛ,స్వాతంత్ర్యాల వెనక వాదుల పాత్ర ఎంతో ఉంది అని పోరాటయోదుల త్యాగం దాగి ఉన్నదని గుర్తు చేసారు.మన వంతు భాధ్యతగా దేశసేవ కొరకు పాటుపడాలని, ప్రతి ఒక్కరూ తమ విధులను భాధ్యతాయుతంగా నిర్వహించి వ్యవస్థకు మంచి పేరు,ప్రతిష్టలు తీసుకురావడానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ టీ. ఇందిరా ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాంపెల్లి ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు కోర్టు సిబ్బంది పోలీస్ సిబ్బంది న్యాయవాద గుమస్తాలు తదితరులు పాల్గొన్నారు.

# 6వ బెటాలియన్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్న్యూస్)– మండలకేంద్రంలో చాతకొండలోని 6వ బెటాలియన్లో అదనపు కమాండెంట్ బి.వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా అదనపు కమాండెంట్ డా.బి.ర్.అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలతో నమస్కరించి, జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కమాండెంట్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజున గణతంత్ర దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలియచేశారు. రాజ్యాంగం రచించడానికి డా.బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పడిన ముసాయిదా కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం దృఢ రాజ్యాంగంగా రచించబడింది,అదనపు కమాండెంట్ బెటాలియన్ పోలీసు అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగిస్తూ భారత రాజ్యాంగ విలువలు దేశ సమైక్యత, శాంతిభద్రతల పరిరక్షణలో, పోలీసులు పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు విధినిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందిని అభినందిస్తూ వారికి ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది. అనంతరం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అధికారులు సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ కె.శంకర్, ఎ.ఓ యం.సత్యవతి, ఆర్.ఐ లు ,ఆర్.ఎస్.ఐ లు, బెటాలియన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– టేకులపల్లి మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలుసోమవారం ఘనంగా నిర్వహించారు. మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ లంకపల్లి. వీరభద్రం, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి బి .మల్లేశ్వరి, టేకులపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ. బత్తుల .సత్య నారాయణ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ బి. సులోచన రాణి, ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాల లో వైద్య అధికారి, కోయగూడెం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు కార్యాలయం ఆవరణలో ప్రాజెక్టు అధికారి.పి.గోవిందరావు, టేకులపల్లి గ్రావిటీ స్కూల్లో చైర్మన్ బోడా. పుణ్య నాయక్ , 36 గ్రామపంచాయతీలలో ఆయా కార్యదర్శులు , మండల పరిధిలోని పాఠశాలలలో ఆయా ప్రధానోపాధ్యాయులు, పలుచోట్ల పలు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు జెండా ఆవిష్కరణలు చేశారు. అనంతరం పలువురు మాట్లాడారు. స్వీట్లు పంపిణీ చేశారు.



# ఉత్తమ ఉపాధ్యాయునిగా నామా నాయక్

ఇల్లందు రూరల్, సూర్య (మేజర్ న్యూస్) –మండలంలోని చెన్నంగులగడ్డ ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు (పిజి హెచ్ యం) గా పనిచేస్తున్న బానోత్ నామానాయక్ కు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం కొత్తగూడెంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ప్రశంసా పత్రం అందుకున్నారు. వరుసగా 15వ సారి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకోవడం జరిగిందని నామా నాయక్ తెలిపారు. బానోత్ నామా నాయక్ కు ఉత్తమ ఉపాధ్యాయుడిగా ప్రశంసా పత్రం రావడం పట్ల చిన్నంగుల గడ్డ ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులతో పాటు మండలంలోని ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



# భద్రాచలం పిఎస్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

– భద్రాచలం పిఎస్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన పట్టణ సిఐ నాగరాజు





భద్రాచలం ఆర్సీ సూర్య (మేజర్ న్యూస్)– డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణముగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ నాగ రాజు అన్నారు. 77వ, భారత గణతంత్ర దినోత్సవం వేడుకలు భద్రాచలం పోలీస్ స్టేషన్ ఆవరణలో పట్టణ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో జాతీయ జెండాను ఆయన ఎగురవేశారు. ముందుగా స్వతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజలు, పోలీసు అధికారులు సిబ్బందికి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.. అనంతరశీ పట్టణ సిఐ నాగరాజు మాట్లాడుతూ, భారతదేశ సమగ్రతకు సర్వతో ముఖాభివృద్ధికి అర్పిసులు కృషిచేసి అశువులు బాసిన మన జాతిపిత మహాత్మా గాంధీ దేశ ప్రథమ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ వంటి ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర భారతదేశం ఏర్పడిందని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయంగా నిలిచిందన్నారు. మనమంతా గర్వించదగ్గ విషయశీ స్వేచ్ఛ స్వతంత్రాణికై తిరుగుబాటు చేసి ఉద్యమించిన స్వతంత్ర సమరయోధులను మనం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఆకాంక్షిస్తూ స్వేచ్ఛ,స్వాతంత్ర్యాల వెనక ఎంతో మంది పోరాటయోధుల త్యాగం దాగి ఉన్నదని ఆయన గుర్తు చేసారు. మన వంతు భాధ్యతగా దేశసేవ కొరకు పాటుపడాలని, పోలీసు అధికారులు సిబ్బంది తమ విధులను భాధ్యతాయుతంగా నిర్వహించి పోలీస్ వ్యవస్థకు మంచి పేరు, ప్రతిష్టలు తీసుకురావడానికి కృషి చేయాలని ఆయన కోరారు.

# మేడారానికి పగిడిద్దరాజు పయనం



–యాపలగడ్డ నుంచి మేడారం వరకు కాలినడక
–హాజరైన మేడారం ట్రస్టు చైర్మన్ ఇర్ప సుకన్య, సమ్మక్క పూజారి స్వామి

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– మేడారం సమక్క భర్త, యాపలగడ్డ గ్రామం అరెం వంశీయుల ఇలవేల్పు పగిడిద్ద రాజును పెళ్లికొడుకుగా ముస్తాబు అయి మేడారంలో జరుగనున్న జాతరకు పయన మయ్యాడు. గుండాల మండలంలోని యాపలగడ్డ గ్రామం నుంచి మేడారం జాతరకు తీసుకెళ్లేందుకు కాలినడక ప్రారంభించారు. ప్రతీ రెండేళ్లకోసారి ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారంలో జరిగే సమ్మక్క సారక్క జాతరకు సమ్మక్క భర్త పగిడిద్దరాజును యాపలగడ్డకు చెందిన అరెం అంశీయులు తీసుకెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. దీనిలో భాగంగానే సోమవారం పగిడిద్దరాజు గర్భగుడి వద్ద పడగలకు ( జెండాలకు) శివసత్తులకు పురాతన కాలంనాటి ఆభరణాలకు పూజారులు, వడ్డెలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక పగిడిద్దరాజు గద్దెల వద్దకు తీసుకెళ్లి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆదివాసి సాంప్రదాయాల నడుమ కాలినడకన మేడారానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఇర్ప సుకన్య, మాజీ చైర్మన్ అరెమ్ లచ్చు పటేల్, సమ్మక్క ప్రధాన పూజారి సిద్ద బోయిన స్వామి, అరెమ్ అప్పయ్య, బుచ్చయ్య, లక్ష్మీ నర్సు,బసవయ్య, చిన్న కాంతారావు, పెద్ద కాంతారావు, సత్యం, జోగయ్య, ఇద్దయ్య, రామారావు, రమణ, నాగేశ్వరరావు, సమ్మయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

–జాతీయ జెండా ఆవిష్కరణ మాజీ జెడ్పిటిసి గిడ్ల పరంజ్యోతి రావు



చుంచుపల్లి, సూర్య( మేజర్ న్యూస్)– మండల పరిధిలోని ఫోర్ ఇంక్లైన్లో గల అంబేద్కర్ నగర్లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. పురస్కరించుకొని సోమవారం ప్రభుత్వ పాలిటెక్నీకల్ సెంటర్, అంబేద్కర్నగర్, 4ఇంక్లైన్ లలో మాజీ జడ్పీటీసీ గిడ్ల పరంజ్యోతిరావు జాతీయ జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛకు అర్థం, అందరికీ న్యాయం, హక్కులకు రక్షణ, కర్తవ్యలకు గుర్తింపు గుర్తింపునిచ్చిన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన ఈ గణతంత్ర దినోత్సవ ఎంతో గర్వకారణమన్నారు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా, కొట్లాది ప్రజలు ఆశలు సాకారమైనా శుభదినమిదని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని డా:బి ఆర్ అంబేద్కర్ మాకందించారని వివరించారు. భారతరాజ్యాంగాన్ని గౌ రవిస్తూ భాధ్యతాయుత పౌరులుగా దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు వై శంకర్, బానోత్ బిచ్చు, పి అప్పారావు, జి రఘు, పి రాంబాబు, గిరి ప్రసాద్, డి శ్రీనివాస్,జేడీ శ్రీనివాస్, జె సారయ్య, పి అజిత్ కుమార్, వై మేఘ శ్యామ్, వై భార్గవి, ఎం పూర్ణిమ పి ప్రమిద,4ఇంక్లైన్ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్స్ తానంగి ప్రవీన్ కుమార్ ( పర్తు ) దంగేటి విజయలక్ష్మి, తేజావత బేబీ, జేడీ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

– జాతీయ జెండాను ఆవిష్కరించిన దారా రమేష్



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జాతీయ జెండాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ధారా రమేష్ ఆవిష్కరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా కార్యాలయంలో నందు జాతీయ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పెండ్యాల విజయభాస్కర్, వాణిజ్య విభాగ్ చైర్మన్ కుర శ్రీధర్, దారా ధీరజ్, చుంచుపల్లి మండల ప్రెసిడెంట్ వారణాసి సురేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొదుమూరి సురేష్, వెచ్చా శ్రీరాములు, వేమిశెట్టి శ్రీనివాస్, గల్లా జగన్నాథం, రమేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ న్యాయవాది, కవి, పామరాజు తిరుమలరావుకు ఘన సన్మానం



భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్ )– భద్రాచలం జ్యూడిషియల్ ప్రథమ శ్రేణి న్యాయస్థానంలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది, కవి అయిన పామరాజు తిరుమలరావు రాష్ట్ర స్థాయి కవితల పోటీలలో వరుసగా మూడు సార్లు ప్రథమ స్థానం పొందిన సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భద్రాచలం జ్యుడిషియల్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వి. శివ నాయక్ మాట్లాడుతూ తిరుమలరావు సాహితీ రంగంలో విశేషంగా కృషి చేసి భవిష్యత్ లో మరిన్ని అవార్డులు సాధించాలని అన్నారు. తిరుమలరావు రచనలలో ప్రకృతి ఆరాధన, అభ్యుదయ భావనలు తొణికిసలాడుతాయని, భద్రాచలం బార్ అసోసియేషన్ సభ్యునిగా న్యాయవాదిగా, కవిగా, బహుముఖ ప్రజ్ఞాశాలి తిరుమలరావు ఉండటం భద్రాచలం బార్ అసోసియేషన్ కే చాలా గర్వకారణం అని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జ్యుడిషియల్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఎ. దుర్గాభవాని, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం, ప్రధాన కార్యదర్శి పి. శ్రీనివాసాచారి, సీనియర్ న్యాయవాదులు ఎం. వి. రమణారావు, పి కృష్ణకుమార్, కొడాలి శ్రీనివాసన్, ఎం. గణపతి రావు, రావి రామ్ మోహన్, నాగ అంబేద్కర్, పేరాల వెంకటేశ్వర్లు, టి.చైతన్య , కిషోర్, శ్రీమన్నారాయణ,కొండపల్లి మహేష్, గౌతమ్, ప్రకాష్, అరుణ్ చంద్, మల్లేష్, ఎం వి. రమణ, క్రీడల కార్యదర్శి బండి రాంప్రసాద్, కె. రాంబాబు, కార్తీక్, టి. లలిత, యస్. సతీష్, డి. సంధ్య, పుష్పలత, ఎం. సంధ్యారాణి,అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ మెరుగుపర్చాలి

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండలంలోని బోడు పరిసర ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ ఇంటర్నెట్ సిగ్నల్ సేవలు మెరుగుపర్చాలని బోడు గ్రామస్తులు, సర్పంచ్ పొడెం స్వరూప కోరారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఎనిమిది సంవత్సరాలుగా బీఎస్ఎన్ఎల్ నెట్వర్క్ ఇబ్బందికరంగా ఉందన్నారు. నెట్వర్క్ మెరుగుపర్చాలని పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళిన స్పందించలేదన్నారు. కనీసం కాల్స్ మాట్లడే పరిస్థితి లేదని, ఇంటర్నెట్ సదుపాయం అధ్వానంగా ఉందన్నారు. బోడు చుట్టూ పక్కల గ్రామాల్లో వేలది మంది బీఎస్ఎన్ఎల్ వినియోదారులు ఉన్నారని, ఉన్నతధికారులు సమస్యను పరిష్కరించాలని కోరారు.

## రెపరెపలాడిన..త్రివర్ణ పతాకం

–తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా రిపబ్లిక్ డే

మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)– 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మణుగూరులో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అద్దంకి నరేశ్ జాతీయ జెండాను ఎగురవేశారు. 1947లో స్వాతంత్ర్యం సాధించిన అనంతరం, 1950 జనవరి 26న మన దేశం స్వంత రాజ్యాంగాన్ని స్వీకరించి సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్రంగా అవతరించింది. ఈ రోజున మనకు రాజ్యాంగాన్ని అందించిన డా. బీఆర్ అంబేద్కర్ తో పాటు రాజ్యాంగ నిర్మాతలందరినీ స్మరించుకోవడం మన కర్తవ్యమన్నారు.మన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం అందించే పవిత్ర గ్రంథం. అదే సమయంలో ప్రతి పౌరుడు తన మౌలిక కర్తవ్యాలను నిర్వర్తించాలని కూడా స్పష్టంగా తెలియజేస్తుందని అన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన వీరులందరికీ ఘన నివాళులర్పించారు.



# రాజ్యాంగాన్ని కాపాడి పూర్తి స్థాయిలో అమలుపర్చడమే జేబీపీ లక్ష్యం

**- జేబీపీ అధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**
**- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**





కొత్తగూడెం, సూర్య ( మేజర్ న్యూస్ )- భారత రాజ్యాంగాన్ని కాపాడి పూర్తి స్థాయిలో అమలుపర్చడమే జేబీపీ లక్ష్యమని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని జిల్లా పార్టీ కార్యాలయం వద్ద,బస్టాండ్ సెంటర్,గాజులరాజంబస్తీ,మధురబస్తీ తదితర ప్రాంతాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా సకల జనులకు ప్రాథమిక హక్కులు,ఆదేశిక సూత్రాలతో పాటు అందరూ సమానమే అని18 సంవత్సరాలు నిండిన వయోజనులకు ఓటు హక్కు రాజ్యాంగం ద్వారా వచ్చిందని, భిన్న భాషలు,భిన్న ప్రాంతాలు,భిన్న సంస్కృతులు,భిన్న మతాలు ఉన్న భారతదేశాన్ని ఒక త్రాటి మీదికి తీసుకువచ్చిన ఘనత భారత రాజ్యాంగానిదని ప్రతీ ఇంట్లో రాజ్యాంగం ఉండాలని,ప్రతీ ఒక్కరూ రాజ్యాంగాన్ని చదవాలన్నారు. జేబీపీ జిల్లా కార్యాలయం నుండి పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ విగ్రహం వరకు వరకు అంబేద్కర్ చిత్రపటంతో,రాజ్యాంగ పీఠికతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,నాగుల రవికుమార్,వినయ్,అల్లకొండ శరత్,రాజు,కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)-మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ గీతం ఆలపించి దేశభక్తి తో కూడిన నినాదాలు చేశారు, నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగం ఏర్పాటు చేసుకుని అమలులోకి వచ్చిన రోజుని మనం ఒక పండగ లాగా నిర్వహించుకుంటున్నాం, సర్వమానవ సౌభ్రాతృత్వం, సమ న్యాయం ప్రతి భారతీయునికి ప్రాథమిక హక్కులు రాజ్యాంగం ద్వారానే మనకు లభించాయని తెలుపుతూ భారత రాజ్యాంగం ఒక పవిత్ర గ్రంథమని భావించాలన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా భారత ప్రజలందరికీ మండల కాంగ్రెస్ తరపున శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ నాయకుడు మట్టా వీరభద్రారెడ్డి దేశభక్తి గేయాన్ని పాడి దేశభక్తి స్ఫూర్తిని పెంచారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి ఓరుగంటి రమేష్ బాబు, కొండబత్తుల ఉపేందర్,మాదినేని రాంబాబు, తూము వీరరాఘవులు, చెంచల రాము, బచ్చు వెంకటరమణ, కంసాని శేషయ్య, తెల్లం వీరభద్రం, బొబ్బాల వీరన్న, బండారు వెంకటేశ్వర్లు, వేముల విజయ్, ఎస్ కే . మోసిన్, చిట్యాల సత్యం, తాటి రాంబాబు, గుర్రం చెన్నయ్య, కోలా శశికాంత్, నూకల సంపత్, కొండూరు సైదులు, రావుల వీరయ్య, ఊకె సత్యం, గుడ్ల వెంకన్న, కోటి నరసింహారావు, కమ్మాల వెంకన్న, మాదినేని నరసింహా రావు తదితరులు పాల్గొన్నారు.

## చేతన మీసేవ నిర్వాహకుడు రంజిత్ నాయక్‌కు ఉత్తమ సేవల ప్రశంసా పత్రం



భద్రాచలం ఆర్‌సి సూర్య (మేజర్ న్యూస్)- భద్రాచలం పట్టణంలోని చేతన మీసేవ కేంద్రం ద్వారా భద్రాచలం ఏజెన్సీ ప్రజలకు, ముఖ్యంగా పేద ప్రజలకు మరియు వృద్ధులకు నిరంతరం సేవలందించినందుకు, చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్ కి ఉత్తమ సేవల ప్రశంసా పత్రం లభించింది.ప్రజల అవసరాలను అర్థం చేసుకుంటూ, సహనంతో, బాధ్యతతో సేవలందిస్తున్న రంజిత్ నాయక్ సేవలను గుర్తించి అధికారులు ఈ ప్రశంసా పత్రాన్ని అందజేశారు.హైదరాబాద్?లో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఈ--సేవల అభివృద్ధి సంస్థ కమిషనర్ టి. రవికిరణ్ ఈ ప్రశంసా పత్రాన్ని అధికారికంగా అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మీసేవ నిర్వాహకులు ఇదే సేవాభావం, అంకితభావంతో ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ ఘనత సాధించిన భూక్యా రంజిత్ నాయక్ ని భద్రాచలం ఏజెన్సీ ప్రజలు, పలువురు ప్రముఖులు హృదయపూర్వకంగా అభినందించారు.

## ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్న కానిస్టేబుల్ శ్రీనివాసరావు



ఆళ్లపల్లి సూర్య (మేజర్ న్యూస్)-ఆళ్లపల్లి స్థానిక పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా యంద్రాతి శ్రీనివాసరావు ఎంతో చురుకుగా ఫ్రెండ్లీ పోలీసుగా ప్రజలతో మమేకమై నిబద్ధతతో విధులు నిర్వహించినందుకు గాను సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రగతి మైదానంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదుగా ఉత్తమ అవార్డు గ్రహీతగా ప్రశంస పత్రం అందుకున్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**-ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా ఆవిష్కరణ**
**-అంబేద్కర్ సేవలను కొనియాడిన అధికారులు**



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యాలయాల ప్రాంగణంలో మువ్వన్నెల జాతీయ పతాకాన్ని అధికారులు ఆవిష్కరించారు.మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో పూరేటి అజయ్, తహసిల్దార్ కార్యాలయంలో జూలూరుపాడు తహశీల్దార్ తుమాటి శ్రీనివాస్,విద్యుత్ శాఖ కార్యాలయంలో ఇన్చార్జ్ ఏఈ డి ప్రవీణ్,విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ జుంకీలాల్,ఫారెస్ట్ కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ గొర్రెముచ్చు ప్రసాదరావు,సొసైటీ కార్యాలయంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ పిఐసి కె శ్రీనివాసరావు,పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరెడ్డి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూలూరుపాడు,పాపకొల్లు, పడమటి నర్సాపురం,కాకర్ల లలో లక్ష్మీ నరసయ్య, మీరా సాహెబ్,జుంకీలాల్,సంజీవరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం నేటి రోజున ఆమోదించబడిందని, ఈరోజునే గణతంత్ర దినోత్సవంగా పరిగణించబడిందని అన్నారు.ఆయన మేధస్సుతో రెండు సంవత్సరాల పదకొండు నెలల 18రోజుల్లో రాజ్యాంగ రూపకల్పన చేశారని పేర్కొన్నారుభారతదేశ పౌరులకు సమాన హక్కులు కల్పించబడేలా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు.రాజ్యాంగం అందించిన ఫలాలనే మనమంతా అనుభవిస్తున్నామని,రాజ్యాంగంలోని అంశాలను గౌరవిస్తూ వాటి అనుగుణంగా హక్కులను సాధించుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## భద్రాచలం ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**

భద్రాచలం ఆర్సీ సూర్య (మేజర్ న్యూస్ )- 77వ భారత గణతంత్ర దినోత్సవం వేడుకలు భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వెంకట్రావు జాతీయ జెండాను ఆయన ఎగురవేశారు ముందుగా స్వతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.. ఈ సందర్భంగా భద్రాచలం నియోజకవర్గం ప్రజలకు అధికారులకు 77వ గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు.అనంతరం, ఎమ్మెల్యే వెంకట్రావు,సర్పంచ్ పూనెం కృష్ణ మాట్లాడారు.రాజ్యాంగాన్ని రచించి ప్రజలకు హక్కులు కల్పించిన మహాదర్శినియుడు అంబేద్కర్ అని వారు కొనియాడారు.. రాజ్యాంగ



స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఆకాంక్షిస్తూ స్వేచ్ఛ,స్వాతంత్ర్యాల వెనక ఎంతో మంది పోరాటయోదుల త్యాగం దాగి ఉన్నదని వారు గుర్తు చేసారు.మన వంతు భాధ్యతగా దేశసేవ కొరకు కృషి చేయాలని సూచించారు. స్వతంత్ర భారతదేశంలో 1950 జనవరి 26 నుంచి గణతంత్ర దేశంగా రూపుదిద్దుకోవడం ప్రతి ఏట జనవరి 26న మనం రిపబ్లిక్ డే వేడుకలు జరుపుకుంటామని గుర్తు చేశారు.. భారతరత్నబిఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందని మనమందరం గర్వించదగ్గ విషయమని అన్నారు.. దేశానికి స్వతంత్రము రావడానికి ఎందరో మహానుభావులు పోరాటాలు నిర్వహించి మన దేశానికి స్వతంత్రాన్ని తీసుకు వచ్చారని కనుక మనము స్వేచ్ఛగా జీవించతున్నామన్నారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూనెం కృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు రమాకాంత్, ఉపసర్పంచ్ రత్నశీ కవిత, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# మేదర సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్‌న్యూస్) -ఇల్లందు నియోజకవర్గ మేదరి (మహేంద్ర )సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా స్థానిక బీట్ మార్కెట్ ఎదురుగా ఉన్న మేదరి మహేంద్ర సంఘం కార్యాలయం ఆవరణలో మేదరి సంఘం గౌరవ అధ్యక్షులు సిలివేరి సత్యనారాయణ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశానికి పూర్తిస్థాయిలో రాజ్యాంగం అమలు అయినా రోజునే గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని,ఈ గణతంత్ర భారతంలో ప్రతి ఫలాలు సామాజిక బడుగు బలహీన వర్గాల ప్రజానీకానికి ప్రభుత్వాలు అందించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మేదరి కులవృత్తికి ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు. నియోజకవర్గ అధ్యక్షులు నీలం రాజశేఖర్ మాట్లాడుతూ యువతకు రాజ్యాంగ హక్కులను పోరాట స్ఫూర్తిని తెలియజేసే విధంగా చైతన్యం కల్పించాలని యువత రాజకీయాలకు వచ్చి ప్రజాస్వామ్యంలో ప్రజలకు సేవలు చేయాలని యువత వల్లనే అభివృద్ధి సామాజిక న్యాయం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తారని కొని ఆడుతూ అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు వలిపి రెడ్డి రాజలింగం,మేదరి సంఘం సభ్యులు, యనమనగండ్ల లక్ష్మయ్య , భాస్కర్, వినయ్,బాబు రావు,రాజు, లోకేష్ భాను, లిఖిత్, సన్నీ, మహేష్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఆళ్లపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ధీరావత్ శ్రీను,స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వాసం సుస్మిత,మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ కొమరం శాంతారావు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ డి. జగదీశ్వర ప్రసాద్ రైతు వేదిక ప్రాంగణంలో ఏఈఓ వంశీ, అలాగే ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ రేవంత్, అలాగే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆర్ ఎస్సై అంబాజీ, అటవిశాఖ కార్యాలయాలలో రేంజర్ కిరణ్, జస్వంత్ ప్రసాద్, ఆళ్లపల్లి భగత్ సింగ్ సెంటర్లో మాజీ ఉప సర్పంచ్ గుంతోజు సదానందచారి,మర్కోడు గ్రామపంచాయతీ కార్యాలయంలో రాధాకృష్ణ, జిల్లా పరిషత్,ఆశ్రమ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు బాబులాల్, ఈసం ముత్తయ్య, స్థానిక రైతు వేదికలో ఏఈఓ విజయ్, బొడ్రాయి సెంటర్లో సర్పంచ్ సుతారి రమాదేవి అలాగే మండల పరిధిలోని ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగరవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వ్యాపారస్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీత సురేష్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- ఆళ్లపల్లి మండల కేంద్రంలోని అటవీశాఖ రేంజ్ కార్యాలయంలో సెక్షన్ ఆఫీసర్ గా సురేష్ ప్రజలతో మమేకమవుతు ఫారెస్ట్ శాఖలో నిబద్ధతతో విధులు నిర్వహించినందుకు గాను సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు గ్రహీతగా ప్రశంస పత్రం అందుకున్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ కోచ్ లకు, క్రీడాకారులకు ప్రశంస పత్రాలు





చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రగతి మైదానంలో జిల్లా స్థాయిలో వివిధ క్రీడ రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన కోచ్ లకు, క్రీడాకారులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. ఉత్తమ కోచ్ అవార్డులను అథ్లెటిక్ విభాగంలో కోచ్ మల్లికార్జున్, లాంగ్ టెన్నిస్ క్రీడ విభాగంలో డానియల్, రాంబాబులు ప్రశంసా పత్రాలను అందుకున్నారు, కాలేజీ స్థాయి విభాగంలో ప్రిన్సిపాల్, ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజ్ పాల్వంచ, పి అనురాధకు, పిడి వెల్ఫేర్ డిగ్రీ కాలేజ్ పాల్వంచ, శ్వేతకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఉత్తమ క్రీడాకారుల విభాగంలో అట్లాటిక్స్ సిహెచ్. కృతిక, రెజ్లింగ్ ఏ. వెంకటప్రసాద్,ఆర్చరీ ఈ. అవంతిక, ఫుట్బాల్ ఎం. యసియా, రైఫిల్ షూటింగ్ కే. శ్రీరామ్, ఫెన్సింగ్ పి. నోయల్ విసెంట్, స్విమ్మింగ్ బి. నాగచైతన్య. ప్రశంస పత్రాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ పరంధామ రెడ్డి, లక్ష్మణ్, ఆఫీస్ సిబ్బంది, కోచ్ లు క్రీడాకారులు, పాల్గొన్నారు.

## సారిక చౌదరి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

**-హాజరైన ఎమ్మెల్యే కోరం, మడత వెంకట్ గౌడ్**



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) -స్థానిక ఆర్ అండ్ ఆర్ కాలనీ కి చెందిన దండు సారయ్య ఎలియాస్ సారిక చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కో కనకయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ పాల్గొన్నారు. సందర్భంగా వెంకట్ గౌడ్ పథకావిష్కరణ జరిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ, బస్తీ ప్రముఖులు, మడత అభిమానులు, ఏక్తా హౌస్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హరిబాబు కుటుంబానికి దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వితరణ

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-మండల పరిధిలోనీ బట్టిల గుంపు గ్రామ పంచాయతీ లోని రాంనగర్ లో అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన కలివేటి హరిబాబు కుటుంబానికి శివకమేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావురావు బియ్యం, వంట పాత్రలు, బట్టలు నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయం అందజేసారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ కలేటి సరిత, ఉప సర్పంచ్ లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ బట్ట సత్యనారాయణ,వీరయ్య గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రి "అర్థో" వైద్యులు డాక్టర్ రాజేష్ కు ప్రశంస పత్రం

**- ఉత్తమ వైద్యాధికారిగా గుర్తించి జిల్లా కలెక్టర్ చే ప్రశంసలు**



కొత్తగూడెం సూర్య(మేజర్ న్యూస్)- జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్తో వైద్యులుగా పనిచేస్తున్న డాక్టర్. కూర రాజేష్ కు ఉత్తమ వైద్యులుగా ఎంపికయ్యారు. సోమవారం పట్టణంలోని ప్రగతి మైదాన్ లో జరిగిన 77వ సాధించే దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ జితేష్ వి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఉత్తమ వైద్య నిపుణులు పురస్కారం అందుకున్న సందర్భంగా డాక్టర్ రాజేష్ ను అన్ని వర్గాల ప్రజలు ప్రశంసలతో ముంచేత్తుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో కాళ్లు, కీళ్లవ్యాధులతో బాధపడుతున్న రోగగ్రస్తులకు తొలిసారిగా ఆపరేషన్ నిర్వహించడంతో ఉత్తమ వైద్యాధికారిగా జిల్లా కలెక్టర్ గుర్తించారు.ఉత్తమ వైద్య నిపుణులుగా ఎంపికై అవార్డు అందుకున్న డాక్టర్ రాజేష్ ను పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా నగేష్, కోడుమూరు సురేష్, వైద్యాధికారి తండ్రి కూర ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆపదలో ఉన్న తోటి భవన కార్మికుడికి ఆర్థిక సహాయం



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-రెండు కిడ్నీలు చెడిపోయి, కుటుంబ సభ్యులను పోషించలేక ఆపదలో ఉన్న తోటి భవన భవన కార్మికునికి ఆర్థిక సహాయాన్ని అందించిన వైనమిది. వివరాల్లోకి వెళితే ఇల్లందు పట్టణంలో భవన కార్మికులుగా పనిచేస్తున్న ఎండి జలీల్‌కు ఇటీవల రెండు కిడ్నీలు చెడిపోయాయి. ఉన్నకొద్ది డబ్బు ఆసుపత్రి ఖర్చులకు సరిపోవుగా భార్య పిల్లలను పోషించుకోలేని స్థితిలో ఉండటంతో ఐఎన్టియుసి యూనియన్ భవన కార్మికులు 25 కేజీల బియ్యం, రూ.2,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో భవన కార్మిక అధ్యక్షులు శివరాత్రి ఎల్లయ్య, ఉపాధ్యక్షులు బత్తుల వెంకటనారాయణ, కమిటీ సభ్యులు కే వెంకటస్వామి, ఎండి హమీద్, జే రక్షణ కుమార్, జాడి నరసయ్య, రామన్న, టి మల్లేష్, వై రమేష్, శివరాత్రి వెంకటేష్ పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న తోటి భవన కార్మికుడికి ఆర్థిక సహాయం



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-రెండు కిడ్నీలు చెడిపోయి, కుటుంబ సభ్యులను పోషించలేక ఆపదలో ఉన్న తోటి భవన భవన కార్మికునికి ఆర్థిక సహాయాన్ని అందించిన వైనమిది. వివరాల్లోకి వెళితే ఇల్లందు పట్టణంలో భవన కార్మికులుగా పనిచేస్తున్న ఎండి జలీల్‌కు ఇటీవల రెండు కిడ్నీలు చెడిపోయాయి. ఉన్నకొద్ది డబ్బు ఆసుపత్రి ఖర్చులకు సరిపోవుగా భార్య పిల్లలను పోషించుకోలేని స్థితిలో ఉండటంతో ఐఎన్టియుసి యూనియన్ భవన కార్మికులు 25 కేజీల బియ్యం, రూ.2,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో భవన కార్మిక అధ్యక్షులు శివరాత్రి ఎల్లయ్య, ఉపాధ్యక్షులు బత్తుల వెంకటనారాయణ, కమిటీ సభ్యులు కే వెంకటస్వామి, ఎండి హమీద్, జే రక్షణ కుమార్, జాడి నరసయ్య, కుంట రామన్న, టి మల్లేష్, వై రమేష్, శివరాత్రి వెంకటేష్ పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాల అమలు చేస్తున్నాం**
**- కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు**





కొత్తగూడెం సింగరేణి, సూర్య ( మేజర్ న్యూస్)– 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ వారి కార్యాలయములో జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగినది. కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి యూనియన్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జే. గట్టయ్య, ఐఎన్‌టియూసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఎం.డి. రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జాయింట్ సెక్రెటరీ ఏ. ఉప్పేందర్ బాబు 77వ గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు.అనంతరం 77వ గణతంత్ర దినోత్సవశీ సందర్భంగా కొత్తగూడెం ఏరియా ప్రధాన వేడుకలు ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం, రుద్రంపూర్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగినది. అలాగే ఎస్అండ్ పిసి, ప్రైవేట్ సెక్యూరిటి గార్డ్స్ వివిధ పాట శాలల విద్యార్ధుల కవాతును గౌరవ ముఖ్య అతిది జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు, స్వీకరించారు. తదుపరి ముఖ్య అతిది ఎం. షాలేం రాజు ఉద్యోగులను అందరినీ ఉద్దేశించి తమ సందేశాన్ని ఇచ్చినారు. కొత్తగూడెం ఏరియా లో వివిధ గనుల్లో నుండి ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక కాబడిన 5 మంది కాంపల్లి వాసు, వళ్ళాల సాంబ మూర్తి, ఎం. రామ కృష్ణ ప్రసాద్, చిల్లపల్లి. రామకృష్ణ, కుందూరు శ్రీనివాస్ రెడ్డిలను ఎంపిక చేయడం జరిగింది. ఉద్యోగులను వారి కుటుంబ సభ్యులను సన్మానించారు. అలాగే కొత్తగూడెం ఏరియా ఉత్తమ అధికారిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న ఎం. షాలేం రాజుకి, ఉత్తమ ఉద్యోగిగా బి. సురేష్ బాబు, ఎలక్ట్రీషియన్ (ఓసిపి), వికే ఓసికి సింగరేణి కార్పొరేట్ సెంట్రల్ ఫంక్షన్ లో జరుగు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో సింగరేణి కాలరీస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డి. కృష్ణ భాస్కర్ ఐఎఎస్ చే సన్మానం జరిగింది. కొత్తగూడెం ఏరియా ఉత్తమ అధికారిగా ఎంపికైన ఎం. షాలేం రాజు ని యూనియన్, సేవా సభ్యులు కొత్తగూడెం ఏరియా లెవెల్ ఫంక్షన్ నందు కూడా సన్మానించడం జరిగింది. అలాగే విధులను ఉత్తమ ప్రతిభ కనబరిచిన కొత్తగూడెం ఏరియాలోని క్లారికల్ స్టాఫ్ కు స్పాట్ క్యాష్ అవార్డులను, ప్రశంసా పత్రాలను అలాగే ఎస్అండ్ పిసి డిపార్ట్మెంట్ వారికి కమండేషన్ సర్టిఫికేట్ / ప్రశంసా పత్రాలను అందజేసినారు. వివిధ పాటశాలల విద్యార్థి విద్యార్ధులతో దేశ భక్తికి సంభధించిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి అలాగే చిన్నారులు వివిధ స్వాతంత్ర సమరయోధుల వేషధారణలను ధరించి ఆహ్వానితులను అలరించినారు. చివరిగా పాటశాలల ప్రధానోపాధ్యాలు, ఈ వేడుకల నిర్వహణలో బాగస్థులైన సంబంధిత డిపార్ట్మెంట్ వారిని మెమొంటో లను బహుకరించినారు. చివరగా గోవర్ధన హరీష్, డివై పర్సనల్ మేనేజర్ వందన సమర్పణతో ఈ కార్యక్రమము ముగిసినది.ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి. మధుర వాణి, కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి యూనియన్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జే. గట్టయ్య, ఐఎన్‌టియూసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ మన దేశం ఏటేట అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ తన ప్రతిభను మరింత మేరుగుపరుచుకుంటూ ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్ధిక శక్తిగా అగ్ర దేశాల సరసన నిలిచింది అనటంలో ఎటువంటి సందేహం లేదన్నారు.డిమాండ్ కి తగిన విధంగా ఇందన అవసరాలను తీరుస్తూ విద్యుత్తుతో పాటు మరిన్ని అనుబంధ సంస్థలకు అవకాశాలను కల్పిస్తున్న సంస్థ మన బొగ్గు పరిశ్రమమే నని అన్నారు.138సంవత్సరాల చరిత్ర కలిగిన మన సింగరేణి సంస్థ దక్షిణ భారత దేశం లోని ఇందన అవసరాలను తీరుస్తున్న అతి పెద్ద బొగ్గు పరిశ్రమ అని అన్నారు.బొగ్గు ఉత్పత్తి లోనే కాకుండా పవర్ ఉత్పాదనలో కూడా మన సంస్థ ముందుకు సాగుతునంధుకు సంతోషముగా ఉన్నది. అన్ని ఏరియాలలో సోలార్ ప్లాంట్లను వేగవంతముగా నిర్మాణం చేపట్టి సోలార్ విధ్యుత్ ను ఉత్పత్తి చేయడం జరుగుతుందన్నారు.సంస్థ అభివృద్ధికి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకొని రక్షణ మరియు నాణ్యతతో కూడిన బొగ్గును వినియోగుదరులకు అందించేందుకు గాను ప్రతి ఒక్కరు తమ విధులను సమర్దవంతంగా, సక్రమంగా రక్షణతో నిజాయితీతో నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయవలసి ఉన్నదని ఈ సందర్భంగా తెలియజేశారు. జికేఓసిని మూసివేస్తున్నందున, కొత్తగూడెం ఏరియా విస్తరణలో భాగముగా ప్రస్తుతము ఉన్న వికే–7 భూగర్భ గనిని వికే కోల్ మైన్స్ ఉపరితల గనిగా చేయుటకు నూతనంగా అనుమతులు రావడం జరిగిందని, ఈ వికే కోల్ మైన్స్ ఉపరితల గని మట్టి తొలగించు పనులు కూడా జరుగుతున్నాయన్నారు. అతిత్వరలోనే బొగ్గు ఉత్పత్తి ని చేయనున్నామన్నారు. సి.ఎం.పి.ఎఫ్. గ్రాట్యుటీ మరియు ఇతర టర్మినల్ బెనిఫిట్స్ వీలైనంత త్వరగా సిటిల్ అవ్వటానికి అన్నీ చర్యలు తీసుకున్నామని, అంతేకాకుండ సి.ఎం.పి.ఎఫ్ చేసే ప్రక్రియను ఆన్లైన్ చేపట్టుట వలన మరింత త్వరగా సెటిల్ అయ్యేలా ప్రణాళికలు చేసి జీరో పెండెన్సీ తో సిఎంపిఎఫ్ క్లెయిమ్ లను దిగిపోయిన కార్మికులకు త్వరితగతిన సెటిల్మెంట్ అయ్యేలా చేస్తున్నామన్నారు.కొత్తగూడెం లో పనిచేసే కార్మికుల కొరకు 3 ఇంక్లైన్ మైన్స్ రెస్క్యూ స్టేషన్ నందు అధికారుల కొరకు నిర్మించిన క్వార్టర్ లను వారికి అర్హత తగ్గట్టుగా కేటాయించడం జరిగిందని, అలాగే ఉద్యోగుల కొరకు నిర్మించిన క్వార్టర్ లను అతి త్వరలోనే కౌన్సిలింగ్ నిర్వహించి అర్హతకు తగ్గట్టుగా వారికి కేటాయిస్తామన్నారు .సంక్షేమ కార్యక్రమంలో భాగంగా సింగరేణి సేవా సంస్థ ద్వారా రామవరం, రుద్రంపూర్, గౌతంపుర్, సత్తుపల్లి ప్రాంతాలలో కార్మికవాడ లలో, స్వయం ఉపాధి కల్పన కొరకు గృహిణులకు మరియు యువతులకు టైలరింగ్, ఎంబ్రాయిడరీ, బ్యూటిషన్, ఫ్యాషన్ డిజైనింగ్ మరియు కంప్యూటర్ కోర్సు లలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ఉత్తమ సేవలకు ప్రశంసపత్రం అందుకున్న అధికారులు



**–కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఎస్పి రోహిత్ రాజ్ చే ప్రశంసలు**



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) మండలంలోని పలు ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి పాటిల్,జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ చేతుల మీదుగా పత్రం అందుకున్నారు.విధి నిర్వహణలో బాధ్యతగా మెలుగుతూ ఉత్తమ అధికారులుగా ఎంపికైన మండల వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్ కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.108 అత్యవసర సేవల విభాగంలో పైలెట్ గా ఉరుమెళ్ళ శ్రీనివాసరావు ను కలెక్టర్ అభినందిస్తు ప్రశంసా పత్రం అందించారు.అటవీ సంరక్షణ లో భాగంగా జూలూరుపాడు ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని రాజారావుపేట ఫారెస్ట్ బీట్ అధికారిగా విధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ అంకితభావంతో విధులు నిర్వహించిన షేక్ రహీమ్ ను ఎఫ్డిఓ యు కోటేశ్వరరావు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.పడమట నర్సాపురం పోస్ట్ మెట్రిక్ బాలికల కళాశాల హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ బి తార ఐటీడీఏ పీవో రాహుల్,డిప్యూటీ డైరెక్టర్ అశోక్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించి ప్రశంసా పత్రాలు అందుకున్న మండల అధికారులను పలువురు అభినందించారు.



# జిల్లా కోర్టులో మువ్వన్నెల రెపరెపలు



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ 77వ రిపబ్లిక్ డే సందర్భంగా జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్ సరిత, న్యాయమూర్తులు ఎం . రాజేందర్, కే కిరణ్, కే .కవిత, ఏ. సుచరిత, బి.రవికుమార్,వి. వినయ్ కుమార్, ఏ.పి.పి. పివిడి లక్ష్మి కొత్తగూడెం బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు జి.గోపి కృష్ణ, ప్రధాన కార్యదర్శి బాగశీ మాధవరావు, కె. రమేష్, సాదిక్ పాషా, ఏ. పార్వతి సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- ఏరియాలోని ప్రతి మైన్ ప్రాంతంలో జాతీయ పతాక ఆవిష్కరణ**
**- ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా నేత ఎండి రజాక్**



కొత్తగూడెం సింగరేణి, సూర్య( మేజర్ న్యూస్)– ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాలతో సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని మైన్స్, డిపార్ట్మెంట్స్, ఓసి, కాలనీలలో సోమవారం జాతీయ పతాకాలను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొని మాట్లాడుతూ కార్మిక వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు ఐఎన్టీయూసీ నాయకులు పాల్గొన్నరు.అనంతరం జి.ఎం ఆఫీస్ లో జాతీయ జెండా ఆవిష్కరనలో పాల్గొని, అనంతరం జయశంకర్ గ్రౌండ్లో జరిగే, ఉత్తమ ఉద్యోగుల సన్మానం, స్కూల్ పిల్లల సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు కొత్తగూడెం ఏరియా ఉత్తమ అధికారిగా అవార్డు తీసుకున్న సందర్భంగా ఆయనను ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌లో ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్, సెంట్రల్ కమిటీ నెంబర్స్, ఎం.కొమర య్య, పోశం శ్రీనివాస్, విప్లవ్ కుమార్,ఫిట్ కార్యదర్శిలు పోపు కుమారస్వామి, చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాష, సిహెచ్.సాగర్, డి. శంకర్ బాబు, ఈ. మోహన్ రెడ్డి, యు. రమేష్ బాబు, జూనియర్ అసిస్టెంట్ సి.హెచ్. జాన్ కేనేడీ, ఐఎన్టీయూసీ నాయకులు వల్లాల సాంబశివరావు, కే. శ్రీనివాస్ రెడ్డి, కె.వి రావు, శ్రీకాంత్ శర్మ, ఎస్కే రియాజ్, కే. కొండల్, ఎండి రహీం, అలీ బేగ్, రాజ్ కుమార్, వినయ్,పాసి, రామకృష్ణ, భరత్, దాసరి శ్రీనివాస్, సాంబశివరావు, అరవింద్, కిషోర్, ఉమర్, ప్రసాద్ ప్రభాకర్, రాజేంద్రప్రసాద్, నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# పెద్దమ్మగుడిలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పాల్వంచ మండలం, కేశవాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో ధర్మకర్తల మండలి సభ్యులు పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, దుగ్గిరాల సుధాకర్, శనిగారపు శ్రీనివాసరావు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

**– కార్యనిర్వహణాధికారిని ఘనంగా సన్మానించిన అర్చక, సిబ్బంది**

శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా ఉత్తమ కార్యనిర్వహణాధికారిగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఈఓ ని శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) నందు అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా, సిబ్బంది పట్టుశాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం అర్చకులు మాట్లాడుతూ దేవాలయములో వివిధ అభివృద్ధి కార్యక్రమములు



చేపట్టడంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా 27 నక్షత్రములకు గుర్తుగా నక్షత్రవనం ఏర్పాటు, నూతన శ్రీ శివాలయ ప్రతిష్ట, భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేయుటలో ఎంతగానో కృషి చేశారని, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్నందుకు గాను వారి సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రం అందచేయడం గర్వకారణమని కొనియాడారు.



## దంతెల బోర పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తుల వితరణ.

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లెంపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రాథమికోన్నత పాఠశాల దంతెల బోర నకు ఎర్ర బోరు గ్రామం నుండి వచ్చే విద్యార్థులు దుస్తులు లేక ఇబ్బంది పడుతున్న సందర్భంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ మిత్ర బృందం నవభారత్ గాంధీనగర్ కు చెందిన 9 మంది మిత్రులు కలిసి ఈరోజు 25 మంది పిల్లలకు ఏకరూప దుస్తులు ఇవ్వడం జరిగింది. ఈ దుస్తులను ఈరోజు జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో దంతెల బోర గ్రామపంచాయతీ సర్పంచ్ కొండ్రు ప్రసాద్ మరియు ఉపసర్పంచ్ తటుకుల మల్లికార్జున్ రావు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ కొండ్రు ప్రసాద్ మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలంటే విద్యా వైద్య సౌకర్యాలు బాగుండాలని ఈ క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటేశ్వర్లు కృషి చేస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. తదుపరి దుస్తులు అందించిన వారిలో చెరుకూరి శేఖర్ బాబు మాట్లాడుతూ ఈ విధంగా దుస్తులు అందించడం చాలా ఆనందంగా ఉందని ఇకమీదట కూడా ఇలాంటి కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. పాఠశాలలో జరిగిన ఆటల పోటీలకు ఉప సర్పంచ్ తట్టుకుల మల్లికార్జునరావు బహుమతులు కొనుగోలుకు సహకారం అందించారు..ఈ సమావేశంలో గ్రామానికి చెందిన వార్డు మెంబర్ సురేష్, గ్రామానికి చెందిన నాగిరెడ్డి, నాగభూషణం, రాంబాబు, సత్యనారాయణ, శ్రీలత రెడ్డి, పూర్వ విద్యార్థి జానకి రాములు, అదేవిధంగా యూనిఫామ్ లు వితరణ చేసిన మిత్ర బృందం సభ్యులు చెరుకూరి శేఖర్ బాబు, మందలపు వెంకటేశ్వర్లు, మేకల రాంబాబు, కొర్ర చీన, లాల్చంద్, ప్రసాద్, నామా సతీష్, ఎం వెంకటేశ్వర్లు, రవీందర్, పాఠశాల ఉపాధ్యాయులు, యాదగిరి, రామేశ్వరి, ఈరు, భీము, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుకా అక్షర మహిళా మండలి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- 77 వ గణతంత్ర దినోత్సవశీ సందర్బంగా మణుగూరు అంబేద్కర్ సెంటర్లోని రేణుకా చౌదరి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి నాయకులు గురజాల గోపి అధ్యక్షతన రేణుక అక్షర మహిళా మండలి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండీ షరీఫ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మిఠాయిలు పంచున్నారు.ఈ కార్యక్రమం లో రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ,సీనియర్ మహిళా నాయకురాలు ఎండీ షబానా, కోరి శ్యామల, మరియు డేరంగుల సుజత, కన్నపురం వసంత, రెడ్డిబోయిన రేణుక, కన్నాపురం శైలజా, బడిశా పార్వతి, సౌజన్య డాకూరి మరియు వెంకట చారి, సత్యనారాయణ, వంశీ, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి

**– రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**–పాల్వంచలోని పలు ప్రాంతాల్లో పతాకావిష్కరణ చేసిన కొత్వాల**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి భారతీయుడు గౌరవిస్తూ, మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాల్వంచలోని పలు ప్రాంతాల్లో కొత్వాల పతాకావిష్కరణలు జరిపారు. పట్టణ పరిధిలోని పాత పాల్వంచ, నవభారత్, గాంధీనగర్, పాలకొయ్యతండా, ఐఎన్ టి యూసి హమాలీ యూనియన్ ప్రాంతాల్లో పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ భారత రాజ్యాంగం వచ్చిన రోజున వేడుకలు జరుపుకోవడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ ప్రెస్ క్లబ్ లో ఘనంగా రిపబ్లిక్ డే ఉత్సవాలు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పాల్వంచ ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. సీనియర్ పాత్రికేయులు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అనుమలగుర్తి అబ్బురామ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత దేశభక్తిని పెంపొందించుకుంటూ దేశాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. పాత్రికేయులు సైతం తమ కథనాల ద్వారా సమాజాన్ని మరింత ముందుకు నడిపించాలని అన్నారు. కార్యక్రమంలో పాల్వంచ ప్రెస్ క్లబ్ సభ్యులు, కస్తూర్బా పాఠశాల బాలికలు, తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి ప్రతీకగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**–పలు చోట్ల ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**–పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**





సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)-గణతంత్ర దినోత్సవం భారతదేశ ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తుందని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. స్వాతంత్ర సమరయోధుల పోరాట ఫలితంగా ప్రపంచంలోనే భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థగా, ప్రజలే పాలకులుగా మారిన దేశంగా నిలిచిందని అభిప్రాయపడ్డారు. సోమవారం కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో పలు చోట్ల జరిగిన జాతీయ జెండా ఆవిష్కరణ వేడుకల్లో డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, డీసీసీ అబ్జర్వర్ యూసుఫ్ భాయ్ లతో కలిసి పాల్గొన్న ఆయన గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. భారత రాజ్యాంగం అమలైన రోజుతోపాటు ప్రజాస్వామ్యం, న్యాయం, స్వేచ్ఛ, ఐక్యత, యువత ప్రేరణ, జాతీయ గర్వం వంటి ఎన్నో అంశాలను గణతంత్ర దినోత్సవం ప్రతిబింబిస్తుందని చెప్పారు. మన గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థలో హక్కులతోపాటు బాధ్యతలు కూడా ఉంటాయనే విషయాన్ని అన్ని వర్గాల ప్రజలు గ్రహించాలని కోరారు. గణతంత్ర దినోత్సవం రోజున భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు, స్వాతంత్ర సమరయోధుల సేవలను స్మరించుకొని వారు చూపిన మార్గంలో పయనించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, కొత్వాల.శ్రీనివాసరావు, టీపీసీసీ సభ్యులు జెబి శౌరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ ఓబీసీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు అనుబంధ విభాగాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## పెన్సిల్ ఆర్ట్ కలెక్టర్ కి బహుకరించిన రాజేష్

**–రాజేష్ ను అభినందించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- గణతంత్ర దినోత్సవం సందర్భంగా యువ కవి, చిత్రకారుడు రాజేష్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ ని కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తాను వేసిన పెన్సిల్ ఆర్ట్ ను కలెక్టర్ కి అందజేశారు.చిత్రాన్ని ఆసక్తిగా తిలకించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్ చిత్రం చాలా బాగా గీసారని రాజేష్ ను అభినందించారు. గతంలో జిల్లా పర్యటనకు వచ్చిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చిత్రాన్ని కూడా కలెక్టర్ ఆధ్వర్యంలో వారికి బహుకరించడాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అనంతరం రాజేష్ మాట్లాడుతూ ఒక కవిగా సమాజాన్ని, ముఖ్యంగా యువతలో చైతన్యాన్ని కలిగించే గీతాన్ని త్వరలో ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు.



# మండలంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని గ్రామ పంచాయితీలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 18 గ్రామ పంచాయతీ కార్యాలయాలలో కార్యదర్శులు, సర్పంచులు ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుభాషిని జెండాను ఆవిష్కరించారు. మండల ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో కృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పలు ప్రభుత్వ కార్యాలయంలో జెండాను సంబంధిత అధికారులు ఎగురవేశారు. అలాగే ప్రధాన కూడలిలో పలు పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్లనే దేశంలో అనగారిన వర్గాలకు హక్కులు లభించాయని, ఆ హక్కులు కాపాడుకునే బాధ్యత మన అందరికీ ఉందని తెలిపారు. మన దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలో హక్కులతో పాటు, బాధ్యతలు కూడా ఉంటాయనే విషయాన్ని అన్ని వర్గాల ప్రజలు గ్రహించాలన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు, వారు చూపిన మార్గంలో మనమందరం పయనించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, ప్రభుత్వ సిబ్బంది, గ్రామ పంచాయితీల సర్పంచులు, ఉప సర్పంచ్లు, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బంది, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలోని త్రివేణి స్కూల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- పట్టణంలోని త్రివేణి స్కూల్‌లో నేడు గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం పట్టణానికి చెందిన ప్రసిద్ధ యూరాలజిస్ట్ డా. రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన భారత గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ, భారత రాజ్యాంగం ఎలా రూపొందించబడిందో విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. రాజ్యాంగం ప్రతి భారతీయ పౌరుడికి కల్పించిన హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించే ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా త్రివేణి స్కూల్ డైరెక్టర్ జి. జగదీశ్ మాట్లాడుతూ, విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, భారతదేశ అభివృద్ధికి వారు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. క్రమశిక్షణ, కఠిన శ్రమ, దేశభక్తి వంటి విలువలతో ముందుకు సాగాలని విద్యార్థులకు హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి స్కూల్ సీఆర్ఓ మురళీ కృష్ణ , ప్రిన్సిపల్స్ శ్రీనివాస్ సింగ్ , మూర్తి, నేతాజీ , వైస్ ప్రిన్సిపల్ సౌజన్య పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి.

## త్రీటౌన్ సీఐగా ఇంద్రసేనారెడ్డి

కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-జిల్లా పోలీసు శాఖలో ఒక్కసారిగా బదిలీ ప్రక్రియ ప్రారంభమైంది. కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ గా ఇంద్రసేనారెడ్డి బాధ్యతలు తీసుకున్నారు. గతంలో ఆయన జూలూరుపాడు సిఐగా పనిచేశారు. ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా ఆయన 3 టౌన్ సీఐగా బాధ్యతలు చేపట్టారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు జరిగేంత వరకు ఎలాంటి బదిలీలు ఉండవని ప్రచారం జరిగినప్పటికీ ఆ ప్రచారాలకు చెక్ పెడుతూ పోలీసు శాఖ ఉత్తర్వులను జారీ చేయడం గమనార్హం.




## విశ్వామిత్ర చౌహాన్ విశేష సేవలకు అపూర్వ గౌరవం



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- పర్యావరణ పరిరక్షణ కొరకు వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తీసుకొని నిరంతరం మొక్కలు నాటుతున్న వరల్డ్ రికార్డ్ హోల్డర్ ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్ ఆరున్నర సంవత్సరాల వయసులో వరుసగా మూడు సార్లు గణతంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డు అందుకున్నారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రశంసా పత్రం అందజేశారు. అనంతరం అవార్డు అందుకున్న విశ్వామిత్ర చౌహాన్ కు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అవార్డు అందుకున్న ప్రకృతి ప్రేమికుడు ప్రతిరోజు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ తో కలిసి తన 1334 మొక్కగా మామిడి మొక్కలు నాటారు.

## ఉత్తమ అధ్యాపకులకు అవార్డుల ప్రధానము

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి పద్మ, డాక్టర్ పూర్ణచంద్రరావు కి గణతంత్ర దినోత్సవ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకోవడం జరిగింది. బోధన ఇతర సిబ్బంది సైదులు కి కూడా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.



## మదర్సాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

-విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన మదర్సా ఛైర్మెన్ ఎండీ యాకుబ్ పాషా
-స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం సందేశంతో గణతంత్ర దినోత్సవ వేడుకలు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక ఒడ్డుగూడెం నందుగల దారుల్ ఉలూం నూరియా హనఫియా మదర్సాలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్సా ఛైర్మెన్ ఎండీ యాకుబ్ పాషా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డా. బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం నవంబర్ 26, 1949న ఆమోదించబడి, జనవరి 26, 1950 నుంచి అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఈ రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యానికి బలమైన పునాదిగా నిలిచిందన్నారు. ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను పాటిస్తూ దేశ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించగా, దేశభక్తి నినాదాలతో మదర్సా ప్రాంగణం మార్మోగింది. కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ ఐక్యత భావనలు మరింత బలపడ్డాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్సా ప్రధాన కార్యదర్శి దస్తగిర్, కోశాధికారి ఇక్బాల్, అకౌంట్ హెడ్ గౌస్ పాషా, ఇంచార్జి గుంశావలి, ప్రిన్సిపాల్ తౌసిఫ్ రజా తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పట్టణంలోని స్థానిక దమ్మపేట సెంటర్?లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జాతీయ జెండాను తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ సిటిజన్ శ్రీపాద సత్యనారాయణ ఆవిష్కరించి ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ దేశ అభివృద్ధికి ప్రతి పౌరుడు బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నారాయణ, చింతల చెర్వు శేఖర్, కొత్తపల్లి విజయ్, బానోత్ బాలాజీ, బత్తుల వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, ప్రశాంత్, శ్రీకాంత్, కిట్టు, రాము, హాథీరామ్, సురేష్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తగూడెం డీఎస్పీగా ఆదినారాయణ



కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖలో కీలక బదిలీలు జరిగాయి. కొత్తగూడెం డీఎస్పీగా ఆదినారాయణ, ఇల్లందు డీఎస్పీగా ఎస్.సారంగపాణి నియమితులయ్యారు. ఆదినారాయణ గతంలో కొత్తగూడెం త్రీటౌన్ సీఐగా పని చేయగా సారంగపాణి ఇల్లందు సీఐగా సేవలందించారు. వీరిరువురు ప్రస్తుతం పదోన్నతి పొందిన ప్రదేశాలలోనే సీఐలుగా విధులు నిర్వహించడం గమనార్హం.

# సింగరేణి ఆధ్వర్యం లో ప్రకాశం స్టేడియం నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు






కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో సింగరేణి ఆధ్వర్యం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సింగరేణి ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ డి. కృష్ణ భాస్కర్, ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఎస్, పిసి సిబ్బంది స్కౌట్స్ కలర్ పార్టీ ముఖ్య అతిథిని వేదిక వద్దకు తీసుకొని రాగా, జాతీయ పతాకాన్ని ముఖ్య అతిథి సింగరేణి ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ డి.కృష్ణ భాస్కర్ పతాక ఆవిష్కరణ చేశారు. అంతకు ముందు సింగరేణి ప్రధాన కార్యాలయములో డైరక్టర్ (పి,పి) కే.వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదే విధముగా సింగరేణి కార్పొరేట్ ఏరియా పరిధి లోని అన్ని డిపార్ట్మెంట్స్,సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో జాతీయ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది మరియు కొత్తగూడెం పట్టణం లోని వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, స్కౌట్స్ అండ్ గైడ్స్, కలర్ పార్టీ, బ్యాండ్ పార్టీ బృందాలు గౌరవ కవాతు వందనం(మార్చ్ ఫాస్ట్) చేశారు. ఈ సందర్భంగా సి ఎండీ మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులకు, కార్మికులకు, అధికారులకు, సూపర్వైజర్ సిబ్బందికి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు స్థానిక ప్రజలకు, పాత్రికేయులకు రిపబ్లిక్ డే సందర్భంగా అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఎంతోమంది దేశ భక్తుల త్యాగాల ఫలితంగా మనం స్వాతంత్రాన్ని సంపాదించుకున్నాం. స్వాతంత్రం తరువాత మన దేశాన్ని ఏ విధంగా ముందుకు తీసుకుపోవాలి అనే విషయంపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన ఒక గొప్ప రాజ్యాంగాన్ని రూపొందించుకున్నాం అని దీని ప్రకారం భారతీయులందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించబడ్డాయి. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛా స్వాతంత్యాలతో దేశంలో జీవించే అవకాశం దక్కింది. అనేక కులాలు, మతాలు, భాషలు ఉన్న మన భారతదేశం భిన్నత్వంలో ఏకత్వంతో ముందుకు నడవడానికి మన రాజ్యాంగమే ప్రధాన కారణము మరియు మార్గదర్శి కూడా.రాజ్యాంగం చూపిన బాటలో మన దేశం ఇప్పటివరకు సంపూర్ణ ప్రజాస్వామ్యాన్ని పాటిస్తూ ప్రగతి పథంలో ముందుకుపోతోంది. మనతో పాటు స్వాతంత్రం సాధించిన అనేక దేశాల్లో తిరుగుబాట్లు, సైనిక పాలనలు నడుస్తుండగా మన దేశం మాత్రం పూర్తి ప్రజా స్వామ్యంతో ముందుకు పోతోంది. ఇది మన యొక్క రాజ్యాంగం గొప్పతనం అని చెప్పక తప్పుడు. రాజ్యాంగాన్ని అమలు జరుపుకున్న ఈ



దినం ఎంతో సుదినం ఈ సందర్భంగా దేశ స్వాతంత్రం కోసం మరియు దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి త్యాగాలు చేసిన మహనీయులకు మన అందరి తరపున జేజేలు పలుకుదాం అని తెలిపారు. రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, మన దేశ ప్రగతికి తమ వంతుగా కృషి చేయాలని కోరుతున్నాను. దేశంలో అనేక ప్రభుత్వ సంస్థలు ఉన్నాయి వీటిలో కొన్ని సంస్థలు మాత్రమే అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని ఇప్పటికీ కొనసాగుతూ ముందుకు పోతున్నాయి. వీటిలో మన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కూడా ఒకటి.1990 దశకంలో తీవ్ర నష్టాలతో రెండు సార్లు బి.ఐ.ఎఫ్.ఆర్ వరకు నివేదించబడినప్పటికీ కార్మికులు, అధికారులు, కార్మిక సంఘాలు సమిష్టిగా పని చేసి దీనిని రక్షించుకున్నారు. ఇప్పటి వరకు మనం దేశంలోనే ఒక అగ్రగామి సంస్థగా వెలుగుతూ వచ్చాము. అయితే నేడు మనం ప్రభుత్వ సంస్థలతోపాటు ప్రైవేటు సంస్థలతో కూడా బొగ్గు మార్కెట్ లో పోటీ పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.ముఖ్యంగా నాణ్యతా ప్రమాణాలను పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మారిన ప్రభుత్వ విధానాల ప్రకారం మనం కూడా పోటీ మార్కెట్లో నిలబడటం కోసం అత్యుత్తమ పనితీరు, నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిన బాధ్యత మనపై ఉంది. ఇప్పటి వరకు బొగ్గు రంగంలో ప్రభుత్వ సంస్థలదే ఆధిపత్యంగా ఉన్నది కానీ ఇకపై ఆ పరిస్థితి ఉండపోవటం లేదు. దేశంలో ఉన్న విద్యుత్ సంస్థల వారు తమకు నచ్చిన చోట నాణ్యమైన బొగ్గను కొనుగోలు చేసే వెసులుబాబు ఇప్పుడు కల్పించబడింది. గతంలో మాదిరిగా మన దగ్గర కొనాలి అనే నిబంధన కానీ, అనుబందం గానీ ఇకపై కొనసాగుతుందన్న భరోసా లేదు.మనం నాణ్యమైన బొగ్గను తక్కువ ధరకు అమ్మినప్పుడు మాత్రమే ఈ పోటీ మార్కెట్లో నిలబడుతాం. కాని మన సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి ఖర్చు ఇతరులతో పోలిస్తే చాలా ఎక్కువగా ఉంది దీనిని తగ్గించుకోవడం కోసం మనం ప్రయత్నిస్తున్నప్పటికీ అది పూర్తిగా సఫలం కావడం లేదు. బొగ్గు ఉత్పత్తి ధర ఖచ్చితంగా తగ్గించుకోవలసిన పరిస్థితులు మన ముంగిట్లోకి వచ్చాయి. ఉత్పత్తి ఖర్చు తగ్గిస్తేనే మనం తక్కువ ధరకు బొగ్గు అమ్మ గలుగుతాం. అప్పుడు మాత్రమే వినియోగదారుడు మన దగ్గర బొగ్గు కొంటారన్న విషయాన్ని ప్రతి ఒక్కడూ గుర్తించాలి.

బొగ్గు ధర ఒక్కటి కాదు నాణ్యత ప్రమాణాలు కూడా పాటించాలి. నాణ్యత తక్కువ ఉన్న బొగ్గను మన వినియోదారులు తీసుకోవడం లేదు. ఎటువంటి మొహమాటం లేకుండా నాణ్యత లేని బొగ్గు మాకు వద్దు అని చెప్తున్నాడు ఇది అందరూ ఆలోచించాల్సిన విషయం.బొగ్గు అమ్ముకుంటేనే మనం మన కంపెనీని నడపగలం, మన ఉద్యోగులకు జీతాలు చెల్లించగలం. మరి మన బొగ్గను మార్కెట్ లో అమ్ముకోవాలి అంటే మన బొగ్గు ధర తగ్గాలి, నాణ్యత ప్రమాణాలు పెంచాలి. ఇవి రెండే ఇప్పుడు మన ముందు ఉన్న అత్యంత కీలకమైన సవాళ్లు ఈ సవాళ్లను అధిగమించడానికి ప్రతి అధికారి, ఉద్యోగి కార్మికుడు, సూపర్వైజర్ ప్రతీ ఒక్కరూ కృషి చేసినప్పుడు మాత్రమే మన కంపెనీకి భవిష్యత్తు ఉంటుంది. ఆ దిశగా ప్రతీ ఒక్కడూ పని చేయాలని, వినియోగదారుల విశ్వాసం పొంది ముందుకు పోవాలని కోడుతూ అందరికీ శుభాకాంక్షలు తెలియజేసారు.

సింగరేణి సంస్థ వ్యాప్తముగా నిర్వహించిన స్పెషల్ క్యాంపెయిన్ 5.ా లో ఉత్తమ ఏరియా గా ఎంపిక అయిన కార్పొరేట్ ఏరియా కు మరియు స్వచ్ఛతా హి సేవ-2025 కార్యక్రమం లో ఉత్తమ ఏరియా గా ఎంపిక అయిన మణుగూరు ఏరియా , ఉత్తమ మొదటి ఏరియా గా ఎంపిక అయిన కార్పొరేట్ ఏరియా లకు ట్రోఫీలను అందించారు. అనంతరం కొత్తగూడెం లోని వివిధ కళాశాల మరియు పాఠశాలల విద్యార్థులు సంస్కృతిక ప్రదర్శనలు చేశారు.

## ఎందరో త్యాగదనుల పోరాట ఫలితమే స్వతంత్రం

### -భారతదేశ నిర్మాణంలో రాజ్యాంగం పాత్ర కీలకం



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)- రామవరంలోని టిబిజికేఎస్ ఆఫీసులో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిపారు. కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కాపుకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. టీబీజీకేఎస్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ మాట్లాడుతూ.. ఎందరో త్యాగదనుల పోరాట ఫలితంగా భారతదేశానికి స్వతంత్రం వచ్చిందన్నారు. వచ్చిన స్వతంత్ర భారతదేశన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకోవడం కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు.ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించి దేశానికి అందించారని కొనియాడారు. గొప్ప రాజ్యాంగము అమల్లోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మయిన్, ఈశ్వరయ్య, సూరిబాబు, గౌస్, తుంగ రాజు, గడప రాజయ్య, పెంట్రాజ్, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, తిరుపతి, రాజేష్, రాజేందర్, పూర్ణ, రాజేష్, చందు, టార్జన్ పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ యూత్ అంకంపాలెం క్రికెట్ టోర్నమెంట్

### -ఫైనల్ లో విజేతగా అంకంపాలెం జట్టు

దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)- ఫ్రెండ్స్ యూత్ అంకంపాలెం క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా సోమవారం ఫైనల్ మ్యాచ్ అంకంపాలెం వర్సెస్ తిరుమలకుంట మధ్య మ్యాచ్ జరగగా అంకంపాలెం ఫైనల్ విజేతగా గెలుపొందడం జరిగింది. రన్నర్ తిరుమలకుంట, మూడవ బహుమతి గొల్లగూడెం, నాలుగవ బహుమతి గండుగులపల్లి టీంలు అందుకోవడం జరిగింది. ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొని క్రీడల్లో ఉన్నతంగా రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసి,వారి చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది, మొదటి బహుమతి అంకంపాలెం టీం సభ్యులకు రూ 50,116/- అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారు అందజేశారు, రెండవ బహుమతి తిరుమలకుంట రూ 30,116/- టీం సభ్యులకు దమ్మపేట మాజీ జడ్పిటిసి వర్యులు పైడి వెంకటేశ్వర్రావు గారు అందజేశారు, మూడవ బహుమతి రూ 20,116/-గొల్లగూడెం టీంకు మాజీ ఎమ్మెల్యే వెచ్చా నాగేశ్వరావు గారు అందజేశారు, నాలుగవ బహుమతి రూ 10,116/- అంకంపాలెం సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి గండుగులపల్లి టీం కి అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు , దమ్మపేట తాసిల్దార్ రామ్ నరేష్, దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, అంకంపాలెం సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి, జగ్గారం సర్పంచ్ వంక జానకిరామ్, ఆర్లపెంట సర్పంచ్ మడకం కుమారి, పార్కలగండి సర్పంచ్ కొమరం సుశీల, తిరుమలకుంట సర్పంచ్ రాజేష్, గండుగులపల్లి సర్పంచ్ మెచ్చు ఈదప్ప,పట్వారి గూడెం ఉపసర్పంచ్ బొల్లికొండ నాగేశ్వరరావు, ఆర్లపెంట ఉపసర్పంచ్ కట్టం సునంద ప్రసాద్, అంకంపాలెం మాజీ ఎంపీటీసీ సోడెం గంగరాజు, అంకంపాలెం మాజీ సర్పంచ్ కాకా అనూష భరత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఫ్రెండ్స్ యూత్ అంకంపాలెం క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు, కమిటీ సభ్యులు క్రీడాకారులు, క్రీడాభిమానులు,గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఫ్రెండ్స్ యూత్ అంకంపాలెం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.



సూర్య
www.suryaa.com
మంగళవారం 27, జనవరి 2026

# భద్రాచలం ఆర్ టి ఓ కార్యాలయం నందు ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



భద్రాచలం ఆర్సి సూర్య (మేజర్ న్యూస్):– రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ఆశయాల అనుకూలంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని భద్రాచలం మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య అన్నారు. సోమవారం భద్రాచలం ఆర్టీవో కార్యాలయం నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వతంత్ర సమరయోధుల కు చిత్రపటాల కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన రాజ్యాంగం మనకు హక్కులతో పాటు బాధ్యతలను కూడా ఇచ్చిందని, ప్రతి పౌరుడు కర్తవ్యబద్ధంగా వ్యవహరించినప్పుడే దేశం నిజమైన అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం అనేది కేవలం పండుగ మాత్రమే కాకుండా, దేశానికి, సమాజానికి మన బాధ్యతలను గుర్తు చేసే రోజు అని తెలిపారు. ఈ నేపథ్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగంలో ప్రజలకు కల్పించిన హక్కులు ఆయన గుర్తు చేశారు. రాజ్యాంగం గొప్పదే, కానీ దానిని ఆచరణలో పెట్టాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు మీద ఉందని తెలిపారు. ప్రత్యేకంగా రోడ్డు భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవిస్తూ, బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని, హెల్మెట్, సీటుబెల్ట్ వంటి రక్షణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణనష్టానికి దారి తీస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి భద్రాచలం అధ్యక్షురాలు మొవ్వా దమయంతి, అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ బి. రాజశేఖర్ రెడ్డి, రాజశేఖర్ (సీనియర్ అసిస్టెంట్), ఎ. ప్రవీణ్ (కానిస్టేబుల్), సిబ్బంది నాగేశ్వరరావు, భీముడు, కామేష్, అలెక్స్, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## 77వ రిపబ్లిక్ డే, పుట్టినరోజు వేడుకల సమ్మేళనంగా విద్యార్థులకు స్టడీ కిట్ల పంపిణీ



భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)– కుంజా సత్యవతి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం భద్రాచలం పట్టణం, రాజీపేట కాలనీలోని మండల పరిషత్ గిరిజన ప్రాథమికోన్నత పాఠశాలలో 36 మంది విద్యార్థులకు స్టడీ కిట్లు పంపిణీ అందజేశారు. మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి కోడలు, కుంజా సుమాంజలి పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం, రిపబ్లిక్ డే రోజున జరగడం విశేషంగా నిలిచింది. అనంతరం ఫౌండేషన్ కన్వీనర్ కుంజా ధర్మ మాట్లాడుతూ రిపబ్లిక్ డే ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. రాజ్యాంగ విలువలు, విద్య ప్రాధాన్యత గురించి తెలియజేస్తూ, పుట్టినరోజులు వంటి సందర్భాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అందరూ అనుసరించాల్సిన మంచి సంప్రదాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు మెంబర్ ఇర్ప అనసూయ, భద్రాచలం ఆదివాసీ సమితి నాయకులు పూనెం వీరభద్రం, మదర్ థెరిస్సా ట్రస్ట్ నిర్వాహకులు కొప్పుల మురళి, పాఠశాల ప్రధానోపాధ్యులు భాషా, ఉపాధ్యాయులు కారం బాబురావు, శ్రీదేవి, గోవిందు, ప్రముఖులు పాయం రత్నాకర్, కుటుంబ సభ్యులు కొర్సా చినబాబు దొర, పాయం శ్రీను, కొర్సా దుర్గ, కొర్సా పల్లవి, సుశీల తదితరులు పాల్గొన్నారు. అలాగే ఫౌండేషన్ సభ్యులు కుంజా సంతోష్, పండా అమృతరావు, తాళ్ళ రమేష్, బోళ్ళ కృష్ణ, తాళ్ళ నాగరాజు, కాట చరణ్, సవలం వంశీ, మెడబలిమి రాము, సవలం గీతా చరణ్, సుధీర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సాయిరాం సెక్యూరిటీ ఏజెన్సీ కి బెస్ట్ పెరఫార్మెన్స్ అవార్డు

కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)– 77వ గణతంత్ర దినోత్సవాన్ని కొత్తగూడెం సింగరేణి ఏరియాలో గల జయశంకర్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకలలో జనరల్ మేనేజర్ షాలేం రాజు ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. అనంతరం వారి చేతుల మీదుగా సాయిరాం సెక్యూరిటీ సంస్థ ఎం.డి బత్తిన మురహరీ గౌడ్ కి బెస్ట్ సెక్యూరిటీ పెరఫార్మెన్స్ అవార్డు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో సింగరేణి అధికారులు, సెక్యూరిటీ గార్డులు తదితరులు పాల్గొన్నారు.




## వార్డుల్లో ఉత్సాహంగా ఎమ్మెల్యే కోరం పాదయాత్ర

- 24 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు ఖాయం
- అభ్యర్థి ఎవరైన కాంగ్రెస్ పార్టీ కే ఓటు వేయాలి
- ఎమ్మెల్యే కోరం కనకయ్య



ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్న్యూస్)–ఇల్లందు పట్టణంలోని 14,15,16 వార్డుల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఉదయం క్యాంప్ కార్యాలయంలో జెండా వందన కార్యక్రమం అనంతరం కనకయ్య వార్డుల్లో కాలినడకన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలోని 24 వార్డుల గెలుపు లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలు సద్వినియోగంచేసుకుంటున్నారని, పేద, బడుగు, బలహీన వర్గాల కు ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. మహాలక్ష్మి పథకం మహిళలకు ఎంతో సౌకర్యకరంగా ఉందని, రాష్ట్రంలో ఇక్కడికి వెళ్లిన ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేస్తున్నారని, ఇండ్లు లేని నిరుపేదలకుఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి జీవితాలలో వెలుగును నింపామని , అదేవిధంగా పేదలకు రూ.500 లకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేయడంతో మహిళలు ఎంతో ఆనందంగా ఉన్నారని, అర్హత కలిగిన ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంటు ఫ్రీ లాంటి పథకాలను పేద ప్రజలు వినియోగించుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తమ గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటున్నారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని, పట్టణాన్ని ఇంకా అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్, సాంబమూర్తి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, తదితరులు ఉన్నారు.



## ఉత్తమ ప్రతిభకు అత్యుత్తమ పురస్కారం



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం భద్రాద్రి కొత్తగూడెం ప్రగతి మైదానంలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో విధులలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన గుండాల పోలీస్ స్టేషన్లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న మండల కేంద్రానికి చెందిన గ్రామాలపాటి నగేష్ కు భద్రాద్రి కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాద్రి ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదుగా ప్రశంసా పత్రం మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో అత్యుత్తమ పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉందని భవిష్యత్తులో విధులు చిత్తశుద్ధితో నిర్వహించి మరిన్ని అవార్డులు అందుకుంటానని అన్నారు. ఈ అవార్డు తనకు రావడానికి కృషి చేసిన ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతగా ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ఆళ్లపల్లి మండల పరిధిలోని మారుమూల ఏజెన్సీ గ్రామాలలో వాగులు వంకలు దాటుకుంటూ సైతం గిరిజన బిడ్డలకు నేనున్నాను అందరు ధైర్యంగా ఉండండి వైద్యురాలుగా మీ ముందుకు వస్తున్న అంటూ ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందే వారు నివాసముంటున్న గిరిజన ప్రాంతాల్లోకి వెళ్లి విస్తృతంగా వైద్య శిబిరాలు నిర్వహించి ఎంతగానో గిరి బిడ్డలకు వైద్య సేవలు అందించినందుకు గాను 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భద్రాచలం ఐటీడీఏ క్యాంపు కార్యాలయ ప్రాంగణంలో ఐటీడీఏ పీవో రాహుల్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు గ్రహీతగా ప్రశంస పత్రం డాక్టర్ సంఘమిత్ర అందుకున్నారు. మండల ప్రజలు సోషల్ మీడియా వేదికగా ఆమెకు పలువురు ప్రశంసలు కురిపిస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అశ్వారావుపేట లో విద్యుత్ కోత

అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని రోడ్డు విస్తరణ పనులలో భాగంగా కొత్త కరెంటు టవర్స్ పై 33కే వి, 11కే వి , ఎల్ టి వైర్స్ వేయడం జరిగినది. రోడ్ కు ఇరువైపులా ఉన్న పాత పోల్స్, వైర్ తీసివేయడం జరుగుతున్న కారణంగా కావున దీనిలో భాగంగా మంగళవారం, బుధవారం ( వినాయకపురం రోడ్ (పోలీస్ స్టేషన్ నుండి పెద్ద రైస్ మిల్), ఓల్డ్ ఆంధ్రాబ్యాంక్ వీధి, దండబత్తుల బజార్, గాంధీ బొమ్మ సెంటర్,ముస్లిం బజార్,దూదేకుల బజార్, చిన్నంశెట్టి బజార్, తూర్పు బజార్, వడ్డెర బజార్, అంబేద్కర్ నగర్, గౌడ బజార్, తిరుమల నగర్, శివయ్య గారి బజార్, గుర్రాల చెరువు రోడ్, రామాలయం బజార్, కొనరు బజార్ మరియు పెట్టామలపల్లి ఉదయం 9గం నుండి మధ్యాహ్నం 3గం వరకు విద్యుత్ అంతరాయము కలుగునని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

## ఇందిరా భవన్ లో జాతీయ జెండా ఆవిష్కరణ

ఇల్లందు రూరల్,సూర్య (మేజర్ న్యూస్) –77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లందు మండలపరిధిలోని 21పిట్ ఏరియా విఠల్ రావు సెంటర్ లో మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్ లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమములో తిలక్ నగర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ దనసరి స్రవంతి రాజు, ఉప సర్పంచ్ ఎస్.కె ఖాసిం, విజయలక్ష్మి నగర్ గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ గుడేల్లి రేణుకా ఉపేందర్, వార్డు మెంబర్లు హరిసింగ్, బద్రు, అజయ్, శ్రీకాంత్, సౌజన్య, సునీత, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాడెం సామ్రజ్, ఎట్టి హరికృష్ణ, వడ్ల శ్రీను, సింగరపు హరీష్, బొమ్మ సతీష్, బర్ల సురేష్, వడ్డేపల్లి సురేష్, లక్ష్మణ్, బొల్లి ప్రశాంత్, మోహన్, రాజేష్, శంకర్, నాని, నాగేందర్, ప్రమోద్ , పాయం రాకేష్, లోకేష్, అభిలాష్, జల్లి రాకేష్, రవితేజ, వట్టం రాజు,వెంకటేశ్వర్లు సన్నీ, తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం టీఎన్జీవోస్ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**- ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అత్యున్నతమైనది:**
**- విధుల్లో నిబద్ధతతో ఉద్యోగులు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి: జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాస్**


**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

77వ గణతంత్ర దినోత్సవ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని, ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ రోజు స్థానిక టిఎన్జీవోస్ భవన ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాస్ పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకే దిక్సూచి అని, మన దేశాన్ని గొప్ప ప్రజాస్వామ్య దేశంగా నిలిపిందని కొనియాడారు. ఎందరో వీరుల త్యాగఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అని, ఆ స్వేచ్ఛను, రాజ్యాంగ విలువలను కాపాడాలి అని పిలుపు నిచ్చారు. ఉద్యోగులు తమ హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించాలని తెలియజేశారు. పాల్గొన్న ముఖ్య నాయకులు: ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, కోశాధికారి వల్లపు వెంకన్న, సహాధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జడ్.ఎస్. జైపాల్ విజయ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్లు యర్రా రమేష్,



శ్రీధర్ సింగ్, అస్లాం, లలిత కుమారి, జాయింట్ సెక్రటరీలు తాళ్లూరి శ్రీకాంత్, బూస చంద్ర శేఖర్, ఏలూరి హరికృష్ణ కోనార్, విమెన్ జాయింట్ సెక్రటరీ శీలం రాధిక రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధా కృష్ణ, పబ్లిసిటీ సెక్రటరీ యర్రమల శ్రీనివాస్, రవిచంద్ర,నెల్లూరి విజయ,మహిళా విభాగం చైర్మన్ మృదుల, సయ్యద్ రహీం ఖమ్మం నగర శాఖ అధ్యక్షులు ప్రభాకర చారి, కార్యదర్శి ఆంజనేయులు, నెల్లూరి రవి,శంకర్, పవన్ వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం పోరం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, కార్యదర్శి నెల్లూరు నాగేశ్వరరావు ,మున్సిపల్ ఫోరం అధ్యక్షులు సుధాకర్, మెడికల్ ఫోరం నాయకులు సైదులు, లావణ్య, కృష్ణ,లక్ష్మి నర్సయ్య, ముఖిత్ తో పాటు పెద్ద సంఖ్యలో కార్యవర్గ సభ్యులు, ఉద్యోగ సంఘ నాయకులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్నిఆవిష్కరిస్తున్న నూతన గ్రామ సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు




**కల్లూరు సూర్య న్యూస్**

**జనవరి 26 :** మండల పరిధి ఎర్రబోయినపల్లి గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామ నూతన సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం గ్రామంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన ప్రతి ఒక్కరిని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సైదులు గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ ఇశ్రాయేలు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు గ్రామ దీపికలు అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి ప్రాథమిక పాఠశాల లో విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి...



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

77 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కూసుమంచి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాల లో ఆటల పోటీలు నిర్వహించడం జరిగినది. ఆటల పోటీలు పాల్గొని గెలిచిన విద్యార్ధిని విద్యార్థులకు సొంత నిధులతో బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల 77 వ గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియచేస్తూ, విద్యార్థులు ను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు మనసును ఉత్తేజ పరచడంతో పాటు విద్యార్థులను మానసికంగా దృఢంగా చేయడం లో తోడ్పడూ అందిస్తాయి అని, ప్రతి విద్యార్థి క్రీడల్లో నైపుణ్యం ను పెంపొందించూ కోవాలి అని తెలియ చేయడం జరిగినది. అదేవిదంగా భారత దేశ అభ్యున్నతి కొరకు డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారి రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలి అని చెప్పటం జరిగింది. అదేవిధంగా ఆటల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్క విద్యార్ధిని విద్యార్థులకు నిరుత్సాహ పరచకుండా అందరికీ బహుమతులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు హేమల తేజవత్, పాఠశాల కమిటీ చైర్మన్ అమ్మ ఆదర్శ





పాఠశాల చైర్మన్ పందిరి కళ్యాణి, ఉపాధ్యాయులు ఏ. శ్రీనివాసులు కె.విజయలక్ష్మీ, కె. శృతి, మదనచారి, కొక్కిరేణి వీరభద్రం, మంద చంద్రశేఖర్ గౌడ్, పెంద్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఖమ్మం ప్రెస్ క్లబ్ లో టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ప్రధాన కార్యదర్శి మైసా పాపారావు హాజరై మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితో జర్నలిస్టుల హక్కుల సాధనకు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ప్రపంచంలోకెల్లా అతి పెద్దదైన భారత రాజ్యాంగం ఇతర ప్రజాస్వామిక దేశాలకు ఆదర్శవంతంగా నిలిచిందన్నారు. మహనీయుల చూపిన బాటలో అందరూ పయనించాలని కోరారు. తొలుత ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామ పురుషోత్తం జెండా ఆవిష్కరణ గావించారు . ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు యూనియన్ జిల్లా కోశాధికారి నాగండ్ల శివానంద, సీనియర్ నాయకులు మొహిద్దిన్, జిల్లా ఉపాధ్యక్షులు పసుపులేటి సత్యనారాయణ, నగర కోశాధికారి ఏలూరి వేణు,యూనియన్ నాయకులు మేడి రమేష్, శివాజీ, రామారావు, అశోక్, నాగేశ్వరరావు, మంద వెంకటేశ్వర్లు, రమేష్ పాల్గొన్నారు.

## సర్పంచ్‌లకు, ఉప సర్పంచ్లకు హైస్కూల్ సన్మానం..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**





సింగరేణిటజనవరి 26ఊ మండల పరిధిలోని మాజీ మల్లయ్య గూడెం సీమలపాడు గ్రామ సర్పంచులకు ఘనంగా సన్మానం. భారత్ 77వ గణ తంత్ర దినోత్సవాల సందర్భంగా బాజుమల్లాయిగూడెం హై స్కూల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో సోమవారం తమ పరిధిలోని బాజు మల్లాయిగూడెం,చీమల పహాడ్ సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు కోరం కోటమ్మ,పోతురాజు ఉపేంద్ర,మాలోత్ లలిత, గుజ్జర్ల పూడి స్వాతి, నాను నగర్ తండా సర్పంచ్ మాలోత్ విజయ కుమారిలను సన్మానించింది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు మాధవ్ మాట్లాడుతూ హైస్కూల్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు, గ్రామ పెద్దలు మాట్లాడుతూ చదువు ఆవశ్యకతను వివరించారు. విద్యనభ్యసించే పిల్లలలో క్రమ శిక్షణతోపాటు వారి తల్లి దండ్రులు కూడా తమ పిల్లల ప్రోగ్రెస్ మీద దృష్టి పెట్టాలని సూచించారు. భవిష్యత్తుకు బాటలు వేసే విద్యను బోధించే ఉపాధ్యాయుల పట్ల గౌరవ భావం కలిగి ఉండాలని, అప్పుడే పిల్లలు ఉన్నత శిఖరాలను అధిరోహించ గలరని హితవు చెప్పారు. ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో 10/10 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందచేస్తామని పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి సిలివేరు రమేష్ తెలిపారు. రాజకీయాలకతీతంగా సాధ్యమైనంత వరకూ హైస్కూల్ అభివృద్ధికి నెమ్మదిగా చర్యలు తీసుకోవడానికి మాత్రమే పూర్వ విద్యార్థుల సంఘం పని చేస్తుందని పూర్వ విద్యార్థి బస్వా సురేష్ బాబు స్పష్టం చేశారు. రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల విజేతలకు 1986 బ్యాచ్ పూర్వ విద్యార్థులు బహుమతులు ప్రదానం చేశారు. సీనియర్ పూర్వ విద్యార్థులు వేల్పుల ధన రాజు, తాటికొండ రాణిలతోపాటు సిలివేరు ఆది నారాయణ, మంద అమృతరావు, కల్లోజి సాల్మన్, గుజ్జర్ల పూడి మాధవ రావు, ఉంగరాల సుధాకర్, మాలోత్ భావ్ సింగ్, మాలోత్ స్వామి, అజ్మీరా శోభన్, పాటి కిష్టయ్య, కోరం రాజేంద్ర ప్రసాద్, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు గుర్రం జగ్గయ్య, మన్నెం బ్రహ్మయ్య, ఉపాధ్యాయులు సీత్యా నాయక్, కనక రాజు, మస్తాన్,సామ్రాజ్య లక్ష్మి, జాషువా తదితరులు పాల్గొన్నారు.